

2లో...

# అత్యంత వైభవంగా యాదాద్రిష్యుడి దివ్య విమాన రథోత్సవ వేడుక

యాదాద్రిలో నేత్రపర్వంగా

స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 10, మార్చి 2025 | 16 పేజీలు




## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులలో ఉమ్మడి జిల్లాకు

# ప్రాధాన్యం

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా శంకర్ నాయక్, దయాకర్ ఖరారు



- ఆమోదించిన ఏఐసీసీ
- ఉత్తర్వులు జారీ
- కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు
- హర్షం వ్యక్తం చేసిన నాయకులు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** ఎమ్మెల్యే కోటాలో భాగంగా ఎమ్మెల్సీలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఇరువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను ఖరారు చేస్తూ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వారి ఖరారును ఆమోదించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వారి ఎంపికని ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేతావత్ శంకర్ నాయక్ , అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీలుగా ఎన్నిక ఖరారు అయింది.

కేతావత్ శంకర్ నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు. 15 ఏప్రిల్ 1972లో నల్లగొండ జిల్లా దిలావర్ పూర్ గ్రామం, దామరచర్ల మండలంలో జన్మించారు. ఎస్టి కులానికి చెందిన శంకర్ నాయక్ ది వ్యవసాయ కుటుంబం. దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 1998 నుండి 2001 వరకు పనిచేశారు. దామరచర్ల మండలం జెడ్పిటిసిగా 2001లో ఎన్నికయ్యారు. 2006 నుండి 2011 వరకు దామరచర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా పనిచేశారు. తిరిగి 2014 నుండి 2019 వరకు జడ్పిటిసిగా పనిచేశారు. 2011 నుంచి 2019 వరకు మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2014 నుండి 2019



# ఆగుతూ.. సాగుతూ..

- -ఐదేండ్లు గడుస్తున్నా అసంపూర్తిగానే
- -శిలాఫలకాలకే పరిమితమైన సమీకృత మార్కెట్ యార్డ్
- -నిధుల లేమీతో చేతులెత్తేసిన గుత్తేదారులు



**భువనగిరి, ప్రభాతవార్త :**

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే బృహత్కర లక్ష్యంతో గత ప్రభుత్వం సమీకృత మార్కెట్ యార్డుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. సకల సౌకర్యాలతో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ యార్డ్‌లను నిర్మించాలనే బృహత్కర లక్ష్యంతో గత ఐదేండ్ల క్రితం ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌యార్డుల నిర్మాణాలకు కోట్లాది రూపాయలను మంజూరు చేశారు. నిధుల లేమీ సమస్య కొట్టుమిట్టాడుతుండడంతో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని కొన్ని మున్సిపాలిటీలలో ఇంటిగ్రేటెడ్ నిర్మాణం పనులు



- గ్రామాలలో సాగు, తాగునీరు లేక ప్రజలు అవస్థలు
- కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న అధికారుల అలసత్వం
- జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని
- మండల ప్రజల విజ్ఞప్తి

# చెరువులు, కుంటలను కబ్జా నుంచి.. కాపాడేవారేరీ?

## ప్రభుత్వ గుర్తింపు పొందిన కుంటలు మాయం

**మునుగోడు, ప్రభాతవార్త**

మన చుట్టూ ఉన్న చెట్లూచేమలు, కుంటలు, చెరువులు, వాగులు వంకలు ఇవన్నీ ప్రకృతిలో భాగమే.. అవి మనకు జీవనాధారంగా రక్షణ కవచమై కాపాడుకుంటూ వస్తున్నాయి. వీటిని మనం జాగ్రత్తగా వినియోగించుకుంటూ జీవనం సాగించాలి. కానీ మనిషి తన స్వార్థ బుద్ధితో బాధ్యతను మర్చిపోయి పకృతి రక్షించకుండా వివిధ రకాలుగా వినాశనం చేస్తుండు. ఫలితంగా ఎన్నో అవస్థలు పడుతుండు. ఇందులో భాగమే మనుషులు అడ్డగోలుగా కుంటలు, చిన్న చిన్న చెరువులను చరబట్టి కబ్జాలు చేయడమే...గొలుసు కట్టు చెరువులు ద్వారా ఒక ఊరు చెరువు నిండి

## ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్రాధాన్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

వరకు జిల్లా ప్రణాళిక సంఘం సభ్యుడిగా పనిచేశారు. 2019లో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. నాగార్జున సాగర్ మునుగోడు హుజూర్నగర్ మిర్యాలగూడ నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన్నారు. పార్టీపరమైన కార్యక్రమాలను ముందుండి నడిపించి విజయవంతం చేశారు. పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. 10 సంవత్సరాల భారత రాష్ట్ర సమి తి పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు సాగించారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగారు. పార్టీ కి కి ఆయన చేసిన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. హర్షం వ్యక్తం చేశారు. ఏఐసిసి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అద్దంకి దయాకర్ నాలుగు ఏప్రిల్ 1971 లో నెమ్మికల్ గ్రామం ఆత్మకూరు ఎస్ మండలం సూర్యపేట జిల్లాలో జన్మించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. 2014, 2018 సంవత్సరాల్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గము నుండి పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2014లో 1847 ఓట్లతో 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 2379 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. ఎన్నో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను తెలంగాణ ఉద్యమం వైపు మరలించేలా దయాకర్ కృషి చేశారు. విద్యావంతుడు కావడంతో సామాజిక అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉంది. 1992 నుంచి 95 మధ్యకాలంలో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 199597 సంవత్సరంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పూర్తి చేశారు. 1998 2001 సంవత్సరంలో ఎంసీఏ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. 20032006 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. 2002లో మాల మహానాడు జిల్లా కన్వీనర్ గా పనిచేశారు. 2009లో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ అధికారిక స్పోక్స్ పర్సన్ గా పనిచేశారు. పార్టీలో పలు పదవులను నిర్వహించి పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఎట్టకేలకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. హర్షంప్రకటించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వీరు ఎన్నిక మరింత ఉపయోగపడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సీనియర్ నాయకులకు పార్టీని మొదటి నుంచి నమ్ముకున్న శంకర్ నాయక్, దయాకర్లకు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వటం పార్టీకి ఎంతో ప్రయోజనం కలుగుతుందని కార్యకర్తలకు ప్రయోజనం ఉంటుందని పార్టీ శ్రేణులు అభిప్రాయ పడుతున్నారు. అధిష్టాన నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నారు. మూడు ఎమ్మెల్సీ ల ఎన్నిక ఖరారు చేయగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఇద్దరికి ఇవ్వడము గమనించదగ్గ విషయం. ఉమ్మడి నల్లగొండ జిల్లాకుపెద్దపీట వేశారనేది బహిరంగ రహస్యం.

## ఆగుతూ .. సాగుతూ ..

**(మొదటి పేజీ తరువాయి..)**

శంకుస్థాపనకే పరిమితం అయితే మరికొన్ని చోట్ల అసంపూర్తిగా అర్ధాంతరంగా పనులు ఆగిపోయాయి. మోత్కూరు, చౌటుప్పల్, యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపాలిటీల్లో నిధుల లేమీతో అసంపూర్తిగానే పనులు మధ్యలోనే ఆగిపోయాయి. భువనగిరిలో 9.72కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ నిర్మాణ పనులకు అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అక్టోబర్ 02, 2021న శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులు సైతం 90 శాతం వరకు పూర్తి అయినట్లు కనిపిస్తుంది. సాంకేతికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మరిన్ని నిధులు మంజూరు చేస్తే ఈ మార్కెట్ యార్డ్ ప్రజలకు వినియోగంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాస్తవంగా ఈ సమీకృత మార్కెట్ యార్డ్ పూర్తి అయితే 192 స్టాల్స్, నాన్వెజ్ వ్యాపార నిర్వహణలకు 48, వెజ్ వ్యాపారాల నిర్వహణకు 102, పండ్లు, పూల, వ్యాపారాల నిర్వహణకు 13 స్టాల్స్ చొప్పున నిర్వహించుకునే అవకాశాలు కలుగనున్నాయి. అదే ఆలేరు పట్టణ కేంద్రంలోని సర్వే నెంబర్ 1026లో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు సమీపంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఎండ్లు గడిచిపోతున్న ఇండ్ల లేమితో అర్ధాంతరంగానే ఆగిపోయాయి. మోత్కూరు పట్టణకేంద్రంలో పాత అంగడి ప్రాంతంలో ఖాళీగా ఉన్న మూడు ఎకరాల స్థలంలో సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణానికి 2022 మే 05న అప్పటి ఎమ్మెల్యే గాధరి కిషోర్ శంకుస్థాపన చేశారు. మూడెండ్లు గడిచిపోతున్నా సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణ పనులు చేసిన పనులకు బిల్లులు రావడం లేదంటూ గుత్తేదారులు పనులు చేయడానికి రావడం లేదు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నిర్మించతలపెట్టిన సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణ పనులు సైతం నిధుల లేమీతో అసంపూర్తిగానే ఆగిపోయాయి. ఈ మార్కెట్ యార్డు నిర్మాణం పూర్తి అయితే 108 దుకాణాలు వ్యాపారస్తులు వ్యాపారం నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. భూధాన్‌పోచంపల్లి మండల కేంద్రంలో నిర్వహించతలపెట్టిన ఇంటిగ్రేడెట్ మార్కెట్ యార్డు నిర్మాణ పనులకు మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆగష్టు 12, 2022న శంకుస్థాపన చేశారు. ఇక్కడ పనులు ప్రారంభానికి నోచుకోకపోవడంతో శిలాఫలకాలకే పరిమితం అయ్యాయి. ఇదిలా ఉండగా ... ప్రతి మున్సిపాలిటీ పరిధిలో కూరగాయలు, మాంసాహారం, పండ్లు, రోడ్ల మీద ఉన్న వ్యాపారాలు అన్ని ఒకేచోట తేవడానికి గత ప్రభుత్వం జిల్లా పరిధిలోని మున్సిపాలిటీల్లో సమీకృత మార్కెట్ యార్డుల నిర్మాణాలకు కోట్లాది రూపాయలను మంజూరు చేసి పండ్ల ప్రారంభానికి అడుగులు వేసింది. యేండ్లు గడిచిపోతున్నా కోట్లాది రూపాయలతో నిర్మించతలపెట్టిన సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణ పనులు నిధుల లేమీతో అర్ధాంతరంగా ఆగిపోయి ముళ్లపొదలు అల్లుకుపోతున్నా అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీల్లో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే అసంపూర్తిగా ఆగిపోయిన నిర్మాణాలకు కోట్లాది రూపాయలు చెల్లించినా చేసిన పనులకు బిల్లులు రావడం లేదంటూ గుత్తేదారులు సమీకృత మార్కెట్ పనులు చేయడానికి ఆసక్తి కనపరచకపోతుండడంతో కోట్లు వెచ్చించినా ప్రయోజనం నిష్ప్రయోజనంగా మారింది. ప్రతి సమీకృత మార్కెట్ యార్డుకు రూ.2కోట్ల నిధులకు తగ్గకుండా నిధులు మంజూరు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా గత ప్రభుత్వం మంజూరు చేసిన సమీకృత మార్కెట్‌యార్డుల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసి పనులు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కుంటలు, చెరువులు కబ్జా నుండి కాపాడేవారేరీ?

**(మొదటి పేజీ తరువాయి..)**

అలుగు పోస్తే ఆ వృథా నీరు మరో ఉరులోని చెరువు,కుంటల్లోకి వెళ్లేందుకు అనుబంధంగా ఏఎమ్మార్పీ కాల్వలను తవ్వారు. ఈ కాల్వల ద్వారా ఎగువభాగంలో చెరువు, కుంటలోకి తూముల ద్వారా చేరవేసిన నీళ్లు వాగులు, వంకలద్వారా పారుకుంటూ దిగువ ప్రాంతంలోని సాగునీటి వనరులను నింపుతున్నాయి. దీంతో వివిధ గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలు జలాలతో నిండి గ్రామాల్లో తాగు, సాగునీటి ఇబ్బందులను లేకుండా జలమే ప్రాణకోటికి జీవనధారం.. చెరువుకుంటలే అన్నిటికీ మూలాధారం అనే నినాదంతో ఆనాటి కాకతీయుల కాలంలో రాణి రుద్రమదేవి పాలనలో అప్పటి ప్రధాన రంగమైన వ్యవసాయం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లింది... సాగు, త్రాగు నీటి కొరత లేకుండా సువిశాలమైన చెరువులు,కుంటలను తవ్వించారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 2007లో 100 ఎకరాల ఆయకట్టు లోపు ఉన్న చెరువులను, కుంటలను పంచాయతీరాజ్ శాఖ నుంచి నీటిపారుదల శాఖకు అప్పటి ప్రభుత్వం బదిలీ చేయగా కుంటలు, చెరువుల ఆయకట్టు విస్తీర్ణం ? ప్రస్తుతం ఏ దశలో ఉంది ? ఎంత ఆక్రమణకు గురైంది తదితర వివరాలను స్వీకరించింది. ఇలా 44 అంశాలతో సమాచారం మొత్తం క్రోడీకరించి నీటిపారుదల శాఖ సమగ్ర రికార్డులను తయారు చేసింది..అధికారుల అలసత్వం, పాలకుల పర్యవేక్షణ లోపంతో నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని అన్ని గ్రామాలలో ఆక్రమణ దారులు రెచ్చిపోతున్నారు.. మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో నీటిపారుదల శాఖ ఆధీనంలో మొత్తం 102 కుంటలు ఉన్నాయి. ప్రతి కుంటకు యూనిక్ ఐడి, జియో ట్యాగ్ ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వారా నీటి నిల్వ, జీవన మనుగడ కోసం, తాగు సాగునీరు కోసం, పర్యావరణ సమతుల్యం కోసం, పక్షులు జంతువుల మనుగడ కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి కుంటలు,చిన్న చిన్న చెరువులు పునరుద్ధరణ చేశారు...కానీ నేడు మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ రైతుల సాగు ప్రజల తాగునీటి అవసరాల కోసం పూర్వకాలంలో ఏర్పాటు చేసిన గొలుసుకట్టుకుంటలన్నీ మాయమైపోతున్నాయి. ఎకరాలలో ఉన్న కుంటలు కుచించుకుపోయి చిన్నపాటి బంధాలుగా మారి గ్రామ రూపురేఖలు మారిపోయాయి. ఎవరి ఇష్టానుసారంగా వాళ్ళు కుంటలను ఆక్రమించుకొని కబ్జాదారులు చేసి సాగు చేస్తున్నారు. దీనివల్ల కుంటలు, చెరువుల విస్తీర్ణం ఘనంగా తగ్గిపోయింది. వర్షకాలంలో చెరువులు కుంటలలో నీరు నిలవలేని పరిస్థితి ఏర్పడింది. తద్వారా భూగర్భ జలాలు తగ్గిపోయి సాగు త్రాగునీరు ప్రజలు అవస్థ పడుతున్నారు. గ్రామాలలో ఎక్కువగా గ్రామాలను పరిపాలించిన మాజీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు ఎక్కువ మొత్తంలో కుంటలను చెరువులను ఖబ్జాలు చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతటితో ఆగకుండా ఇండ్ల నిర్మాణాలు కూడా చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన కుంటలు సైతం మాయమవుతున్న రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు చూసి చూడనట్లుగా అలసత్వం వహిస్తున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ కబ్జాలకు గురైన చెరువులు, కుంటలపై చొరవ చూపి భూగర్భ జలాలను అడుగంటకుండా కుంటలను కాపాడాలని, సాగు తాగునీరు సమృద్ధిగా అందేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అత్యంత వైభవంగా యాదాద్రిష్యుడి దివ్య విమాన రథోత్సవ వేడుక

**యాదగిరిగుట్ట మార్చి 9 ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి ్మ నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల తేది.0103 2025 శనివారము నుండి తేది.11032025 మంగళవారము వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడుతున్నాయిబ్రహ్మోత్సవములలో భాగంగా ఆదివారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము స్వామి వారిని శ్రీ మహావిష్ణువు అలంకారము గరుడ వాహన శేవలో అలంకరించి ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, స్వామివారి అత్యంత వైభవముగా మేళ తాళాలతో వేద పారాయణికులు పారాయణాలు పటిస్తుండగా భక్తులు స్వామి వారి గోవింద నామాలను పటిస్తూ ఆలయ తిరువీధులలో ఊరేగింపు సేవ నిర్వహించారు.శ్రీ మహావిష్ణువు అలంకారము, గరుడ వాహన శేవ ప్రత్యేకత :శ్రీ మహా విష్ణువు వేద స్వరూపుడు అయిన పరమాత్మ వేదాత్మకుడైన గరుడవాహన శేవలో బ్రహ్మోత్సవములలో భక్త కోటికి దర్శనమిచ్చారు. శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో గరుడుడికి పెరియతిరువడి అని పేరు. అనగా గొప్ప దాసుడని అర్థము. స్వామి వారికి దాసుడుగా, సఖుడుగా, వాహనముగా, ఆసనంగా అనేక విధములైన కైంకర్యములు నిర్వహిస్తాడు గరుడుడు. గరుడవాహనారూపుడైన స్వామి వారి దివ్య దర్శనము వల్ల సర్వ, జ్వరాది బాధలు నశించి, ఆధ్యాత్మిక జ్ఞానం కలుగునని శాస్త్రములు సూచించుచున్నవి. సాయంకాల కార్యక్రమములు :సాయంకాలము శ్రీ స్వామి వారి ఆలయములో చతుస్థానార్చనలు, మండప ఆరాధనలు, మూలమంత్ర జపములు, ద్వార తోరణ పూజలు, దివ్య ప్రబంధ పారాయణాదులు, మహామంత్ర పుష్ప పఠనములు, పురాణ, ఇతిహాస, విజ్ఞాపనలు నిర్వహించి. అనంతరము దివ్య విమాన రథోత్సవ వేడుకలు శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. రథాంగ హోమము, రథబలి నిర్వహించి. శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తుల అలంకార శేవ రథముపై వేంచేపు చేసి భక్తులకు దర్శనార్థము ఇస్తూ ఆలయ తిరువీధులలో అంగరంగ వైభవముగా ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, ఆచార్య బృందం, పారాయణీకులు రథోత్సవ వేడుక నిర్వహించారు. రథారూఢులైన స్వామి వారిని దర్శించిన జన్మ రాహిత్యం, మనోరథ సిద్ధి అందివ్వగలదని ఈ వేడుక సూచించుచున్నది. సర్వ ఉపనిషత్సారం, సర్వవేదసారం, సర్వ మంత్ర, యంత్ర, తంత్ర స్మృతిసారం, అంతరార్థం కలిగిన ఈ రథోత్సవ వేడుక దర్శించిన సర్వ సంపత్ కరమని, మోక్ష సిద్ధి కలుగునని వేదోక్తమై లో యున్నది. ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు :బ్రహ్మోత్సవములలో నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా నిర్వహింపబడిన కార్యక్రమ వివరములు :శ్రీ లక్ష్మీ ్మ శ్రీనివాస భజన మండలి, హైద్రాబాద్ వారిచే భజన నిర్వహించారుయాదాద్రి భజన సేవా సమితి, యాదగిరిగుట్ట వారిచే భజన నిర్వహించారు.శబరి గిరీశ ,అయ్యప్ప భక్త బృందం,కార్వాన్ వారిచే భజన నిర్వహించారుఆలయ ఆస్థానం విద్వాంసులు చే మంగళవాద్యం నిర్వహించారు ఆలయ ఆస్థానం విద్వాంసులు చే వైదిక ప్రార్థన నిర్వహించారు.శ్రీమాన్ అమరవాది వేంకట నరసింహాచార్య స్వామి , హైద్రాబాద్ వారిచే దశావతార వర్ణన క్రమం వివరిస్తూ నరసింహ అవతార వైభవం గురించి ఉపన్యాసం నిర్వహించారు.శ్రీమతి విజయవల్లీ భరద్వాజ్ భాగవతారిణి, హైద్రాబాద్ వారిచే గజేంద్ర మోక్షం అనే హరికథా గానం నిర్వహించారు.కుమారి ఈదుల కంటివీణ మరియు కుమారి స్వతంత్రకృష్ణ బృందం, యాదగిరిగుట్ట వారిచే కూచిపూడి నృత్యం నిర్వహించారుమంజులా డాన్స్ అకాడమి, హైద్రాబాద్ వారిచే కూచిపూడి నుత్యం నిర్వహించారు.శ్రీ వేంకట అన్నమాచార్య ప్రాజెక్ట్ బృందం, హైద్రాబాద్ వారిచేశ్రీ స్వామి వారి సేవ ముందు కోలాట నుత్యం నిర్వహించారు.సాయంకాల కార్యక్రమము :శ్రీ వాగ్దేవి మ్యూజిక్ అకాడమి, హైద్రాబాద్ వారిచే భక్తి సంగీతం నిర్వహించారు.వైష్ణవి గోపాల్ బృందం, హైద్రాబాద్ వారిచేవీణావాద్యం నిర్వహించారుశ్రీ కాసర్ల విశ్వజ ప్రసాద్ మరియు విష్ణుజ, హైద్రాబాద్ వారిచే కూచిపూడి నృత్యం నిర్వహించారు.శ్రీ ఒగ్గు శ్రీను బృందం, మల్లాపురం వారిచే ఒగ్గుకథ నిర్వహించారు.శ్రీ గడ్డం సుదర్శన్, యాదగిరిగుట్ట వారిచే చిందు యక్షగాణం నిర్వహించారు. రథం ముందు చెక్కభజన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి భజన మండలి, షాపెల్లి కోలాటం శ్రీ వేంకట అన్నమాచార్య ట్రస్ట్, తెలంగాణ వారిచే నిర్వహించారు .బ్రహ్మోత్సవములలో నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా సాయంకాలము గం.600ల నుండి రాత్రి గం.900ల వరకు అనుశ్రీ ఈవెంట్స్, హైద్రాబాద్ వారిచే సంగీత విభావరి నిర్వహించారు.ఈ సేవలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు వేద పారాయణికుల పారాయణాలు వేదపఠనాల నడుమ స్వామి వారి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర రావు , డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, రమేష్ బాబు.ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు.

# సెల్‌ఫోన్ల టవర్ల పరికరాలను దొంగలించే దొంగల ముఠా అరెస్ట్





నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 9

గత కొంత కాలం నుండి పెద్దవూర, తిరుమగిరి సాగర్, హాలియా మరియు నరస రావు పేట ల పరిధి లో గల ప లు ఎయిర్ టెల్ బిఎస్ఎన్ఎల్ టనర్ సెల్ టవర్ లకు 5.బి సిగ్నల్స్ కోసం బిగించే (రేడియో రిమోట్ యూనిట్),(బేస్ బాండ్ యూనిట్) లను దొంగిలించి వాటిని హైదరాబాద్ లోని నాంపల్లి లో వారికి తెలిసిన మాలిక్ అనే వ్యక్తి కి అమ్మి వచ్చిన డబ్బులను వారు సమాన వాటాలుగా పంచుకునేవారు. ఈ విదముగా వారు పెద్దవూర మండల పరిధిలో రెండు సెల్ టవర్ లలో, తిరుమగిరి సాగర్, హాలియా లలో మరియు నరస రావు పేట పరిధిలో రెండు సెల్ టవర్ లలో ఎయిర్ టెల్ టవర్ లకు బిగించికొం ఏబీ బి యు లను ను సవాలు గా మారి వరుస దొంగతనాలు చేస్తున్న క్రమములో అట్టి ముఠా కి దొంగిలించినారు. ఇట్టి వరుస దొంగతనాలకి పాల్పడుతున్న దొంగల ముఠా గత కొంకాలముగా పోలీసులకు దొరకకుండా ముగ్గురు నేరస్తులను జిల్లా ఎస్ పిశ్రీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డి.ఎస్.పి . రాజశేఖర్ రాజు పర్యవేక్షణ లో నాగార్జున సాగర్ సర్కిల్ సీఐ బీసన్న ఆధ్వర్యం లో పెద్దవూర ఎస్సై వీరబాబు మరియు హెడ్ కానిస్టేబుల్ ఇద్దయ్య మరియు సిబ్బంది లోకేశ్ రెడ్డి, యాదయ్య, శ్రీకాంత్, వెంకట్ రామ్ రెడ్డి లు కలిసి ఇట్టి నేరస్థులను పోతునూర్ గ్రామ శివారులో టోల్ గేట్ వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి, ఒక ఆర్ ఆర్ యు యూనిట్, రూ.1,50,000 వేల రూపాయలు నగదు, ఒక సెల్ ఫోన్ మరియు ఒక ఫోర్డ్ కార్ లను స్వాధీనము చేసుకున్నారు. నేరస్తులు అందరూ ఒక ముఠాగా ఏర్పడి ఒక పథకం ప్రకారం సులబముగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యం తో ఇట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇట్టి నేరస్తులు ఇద్దరికి గతములో సెల్ ఫోన్ టవర్ లలో పని చేసిన అనుభవం ఉన్నందున సులభముగా డబ్బులు సంపాదించడానికి ఇట్టి (రేడియో రిమోట్ యూనిట్), (బేస్ బాండ్ యూనిట్) ను టవర్ నుండి తొలగించడం ద్వారా సెల్ ఫోన్ వినియోగ దారులకు ఎటువంటి సిగ్నల్స్ ప్రాబ్లమ్ ఉండదు మరియు ఇంటర్ నెట్ ప్రాబ్లమ్ కూడా ఉండదుకేవలం 5.6 సిగ్నల్స్ రాకుండా 4.6 సిగ్నల్స్ వస్తాయి అని తెలిసి వారు ఇట్టి దొంగతనాలు చేయడం వల్ల దొంగతనం జరిగిన విషయం తెలుసుకోవడానికి కూడా చాలా సమయం పడుతుంది కాబట్టి ఎవరికి దోరకకుండా సులబముగా తప్పించుకోవచ్చు అనే ఉద్దేశ్యం తో వారు రాత్రి పూట నిర్మానుష్య ప్రదేశాలలో ఉన్న ఎయిర్ టెల్, బిఎస్ఎన్ఎల్సెల్ ఫోన్ టవర్ లను టార్గెట్ చేసుకొని ఇట్టి దొంగతనాలకు పాల్పడ్డారు. వారందరినీ విచారించగా, వారు మొత్తం ముఠా సభ్యులు కలిసి పెద్దవూర, తిరుమగిరి సాగర్, హాలియా మరియు నరస రావు పేట లలో మొత్తం 05 కేసులలో నేరం అంగీకరించినారు. ఇట్టి కేసులను చేధించుటలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులైన మిర్యాలగూడ డి.ఎస్.పి . కె రాజశేఖర్ రాజు గారిని, నాగార్జున సాగర్ సర్కిల్ సీఐ కె బీసన్న గారిని, పెద్దవూర ఎస్సై వీరబాబు మరియు హెడ్ కానిస్టేబుల్ ఇద్దయ్య మరియు సిబ్బంది లోకేశ్ రెడ్డి, యాదయ్య, శ్రీకాంత్, వెంకట్ రామ్ రెడ్డి లను నల్లగొండ ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపిఎస్ గారు అభినంధించినారు.

# అఖిల భారత పద్మశాలి మహాసభకు తరలి నేతలు

హాలియా, ప్రభాతవార్త, మార్చి 9:



హైదరాబాద్ లో జరిగిన 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ కు స్థానిక పద్మశాలి నేతలు ఆదివారం తరలి వెళ్లారు. 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభలో పద్మశాలి నేతన్నల సమస్యలపై ప్రధాన ఎజెండా కార్యక్రమం నిర్వహించినట్లు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు హాలియా నుండి ప్రత్యేక వాహనంలో పద్మశాలి సంఘం నేతలు తరలి వెళ్లారు. కార్య కమంలో పద్మశాలి సంఘం నాయకులు మాజీ ఎంపిటిసిలు చెరుపల్లి ముత్యాలు, గడ్డం రమణయ్య సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్, గద్దె నాగరాజు, కొంగరి రమణయ్య, అయిటిపాముల శంకర్, నామిని ఆనంద్, ఆనందం ఏడుకొండలు, శిరందాసు రమేష్ ,గుజ్జరి నవీన్, గంజి కృష్ణయ్య, తిరు పతయ్య, రాపోలు వాసు పలువురు పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కెల్లా అన్నదానం మిన్న

పెద్దవూర మార్చి 9 ప్రభాతవార్త



అన్ని దానాల కెల్లా అన్నదానం మిన్న అని ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంకణాల నివేదిత రెడ్డి అన్నారు. మండలం లోని పోతునూరు గ్రామానికి చెందిన బొడ్డు చిన్న వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అది తెలుసుకున్న ఎన్ ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ భారతీయ జనతా పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న మననివేదిత అంత్యక్రియలు అనంతరం వచ్చిన బంధువులకు కులస్తులకు 150 మందికి (భోజనాలు) పంపిస్తున్న మన పులిచెర్ల గ్రామానికి చెందిన రైతు బిడ్డమన నివేదిత మునుపెన్నడూ లేని విధంగా అడగాలే కాని లేదన కుండా ప్రతి ఒక్క నిరుపేదకు వెన్నుదన్నుగా నిలుస్తున్న మన నాగార్జున సాగర్ నియోజకవర్గ ఆపద్బాంధవుడు శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి గారు,నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల పరిధిలో పరిధిలో ఉన్న గ్రామాలలో భోజనాలు పంపించడం జరిగింది. స్వర్గస్తులు అయ్యినారని మాకు తెలియగానే వారి కుటుంబాలకి అండగా ఎన్ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి 150 మంది చొప్పున భోజనాలు పంపించడం జరిగింది. అణగారిన వర్గాలకు, నిరుపేద కుటుంబా లకు మనఅన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమాన మైనది"..."అన్నం పరబ్రహ్మ స్వరూపం దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్నమనిషిని పూర్తిగా సంతృప్తి పరిచేది ఒక్క అన్నదానం మాత్రమే అని నిరుపేదల ఆదరిద్దాం అనే సరుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి కంకణాలు నివేదిత రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రామకృష్ణ సాయి శివ శారద మురళి తదితరులు పాల్గొన్నారు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

హాలియా, ప్రభాతవార్త, మార్చి 9:



హాలియా మున్సిపాలిటీలోని శ్రీ లక్ష్మీ నరసింహా గార్డెన్స్ లో అనుముల మండలం వీర్లా గడ్డ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని (పుల్లారెడ్డి గూడెం) గ్రామానికి చెందిన మండల బి.ఆర్.యస్ నాయకులు మనాది పురుషోత్తం యాదవ్ మేనల్లుడు అభినయ్ యాదవ్ మధుమిత వివాహ మహోత్సవంలో నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఆయన వెంట అనుముల మండల మాజీ ఎంపీపీలు సుమతి పురుషోత్తం, అల్లి పెద్ది రాజు యాదవ్, జిల్లా బి.ఆర్.యస్ నాయకులు బాణావత్ బాబురావు నాయక్, పసుల ప్రసాద్ యాదవ్, బి.ఆర్.యస్ యువ నాయకులు చల్లా కొటేష్ యాదవ్, దుబ్బ శివాజీ, కొట్టల శ్రీను, కుంటిగొర్ల లింగయ్య యాదవ్, తెలంగాణ ఉద్యమ నాయకులు ఇండ్ల అంజిబాబు, ఆవుల భిక్షం యాదవ్, దుండిగల శ్రీను, మగ్బుల్, భీమా నాయక్ తదితరులు ఉన్నారు.

# హామీలు ఫుల్...ఆచరణ నిల్...

## సిపిఎం మండల కార్యదర్శి అవుత సైదులు



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 9:** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఆరు గ్యారంటీలతో పాటు అనేక వాగ్దానాలు చేసి నేడు హామీలను పూర్తిగా విస్మరించిందని సిపిఎం మండల కార్యదర్శి అవుతా సైదులు ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివారం హాలియాలోని సాయి ప్రతాప్ నగర్ లో సిపిఎం పోరుబాట సర్వే లో పాల్గొని ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెం టీలు హామీల అమలులో ప్రజలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకులు మారిన వారి పాలనా విధానం మారలేదని కొత్త సీసాలో పాత సార మాదిరిగానే ఉందన్నారు. పేదలకు ఇందిరమ్మొండ్లు, మహిళలకు 2500, పెన్షన్ 4000 తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రేవెల్లి వెంకటేశ్వర్లు, వెంకన్న, నాయకులు కాట్న వెంకటయ్య, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

# నాట్కో క్యాజువల్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలి

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ,మార్చి, 9 :

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లోని నాట్కో ఫార్మా కంపెనీలో 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న క్యాజువల్ కార్మికులని తక్షణమే పర్మనెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, జిల్లా నాయకులు ఎస్ కె. బషీర్ డిమాండ్ చేశారు.ఆదివారం నాడు నందికొండ మున్సిపాలిటీ నాగార్జున సాగర్ లో సిఐటియు కార్యాలయంలో నాట్కో ఫార్మా కంపెనీ క్యాజువల్ మరియు పర్మనెంట్ కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల సర్వీస్వున్న క్యాజువల్ మరియు కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేసి వారికి పిఎఫ్, ఇఎస్ఐ ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలని కుదించి కార్మికుల శ్రమ దోపిడీ చేస్తూ యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. కేంద్ర ,రాష్ట్ర పాలకులు కార్మికులను విభజించి పాలిస్తున్నారని కార్మికుల జెండాలు వేరైనా కార్మికుల అజెండా ఒకటే అనే పద్ధతిలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ఐక్య ఉద్యమాలు నడపడంలో సిఐటియు ముందుందని తెలియజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో ,పరిశ్రమలలో కార్మికుల కనీస వేతనం 26,000 రూపాయలు ఉండే విధంగా పాలక ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రేబెల్లి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, అనిల్, కత్తి శీను ,నాగరాజు ,రాము ,జటావత్ శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.



# రూ. 10 కోట్లతో అప్రోచ్ రోడ్డు మంజూరు



చిలుకూరు మార్చి 9 ప్రభాత వార్త

చ్తిలుకూరు మండలం సీతారాంపురం గుట్టల్లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూలు అప్రోచ్ రోడ్డుకు రూ. 10 కోట్లు మంజూరయ్యాయి ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పోరేట్కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మించాలని నిర్ణయించింది ఇందులో భాగంగా రెండో విడతలో కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు మండలం సీతారాంపురం గ్రామానికి ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేసింది దీని నిర్మాణ పనులకు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు శంకుస్థాపన చేశారు2.5 కిలోమీటర్లు....సీతారాంపురం గుట్టల్లో 11 51 సర్వే నెంబర్లు గల ప్రభుత్వ భూమిలో 22 ఎకరాల్లో ఈ ఇంటిగ్రేటెడ్ స్కూలు భవనాలను నిర్మించనున్నారు అయితే ఈ భూమి కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై సీతారాంపురం స్టేజి నుండి హుజూర్నగర్ వైపు అర కిలోమీటర్ దూరంలో జాతీయ రహదారి నుంచి 2.5 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది జాతీయ రహదారి నుంచి ఆ పాఠశాల వరకు ఉన్న డొంక రోడ్డు ఉంది ఇక్కడ డబుల్ లైన్ల బిటి రోడ్డు వేసేందుకు ఆరు అండ్ బి శాఖ నుంచి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రూ. 10 కోట్లు మంజూరు చేయించారు యంగు ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు ఇప్పటికే రూ. 250 కోట్లు మంజూరు చేయించారు.రోడ్డుకు నిధులు మంజూరు చేయించాం. ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి కోదాసీతారాంపురం గుట్టల్లో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు జాతీయ రహదారి నుంచి స్కూల్ వరకు అప్రోచ్ రోడ్డుకు రూ. 10 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు

# ఆర్యవైశ్య జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గరినే ఉమా...



కోదాడ, మార్చి 9, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన గరినే ఉమామహేశ్వరి ఏకగ్రీవంగా నియమితులైనట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయంగా, ఆర్యవైశ్య సామాజికపరంగా నియోజకవర్గంలో గుర్తింపు ఉన్న వైశ్యరత్న గరినే కోటేశ్వరరావు కోడలైన ఉమామహేశ్వరికి జిల్లా స్థాయి అవకాశం రావడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని, మహాసభ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా తెలియజేస్తూ జిల్లాలోని ఆర్యవైశ్య మహిళల ఐక్యతకు కృషి చేస్తానని ఉమామహేశ్వరి తెలిపారు ఆర్యవైశ్య మహిళలను రాజకీయంగా చైతన్య పరిచేందుకు తన వంతు కృషిచేసి సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఆమె ఎన్నికపై జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, గారినే శ్రీధర్ ,వంగవీటి శ్రీనివాసరావు, పబ్బిశెట్టి సతీష్, దివ్వేల రామారావు, మూడు గుంట్ల శ్రీనివాసరావు, తవిడిషెట్టి నాగేశ్వరరావు, ఓరుగంటి పాండు యాద సుధాకర్, వైశ్య యువజన సంఘ నాయకులు యిమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, ఓరుగంటి నిఖిల్ ,బెలిదే భరత్, వంగవీటి శరత్చంద్ర, అవోప కార్యవర్గం, వాసవి క్లబ్స్ బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎండిన పంట పొలాల్లో వినూత్న నిరసన



ˇ మునగాల మార్చి 9 ప్రభాతవార్త

ఎండిన పొలాల్లో బైక్ తిప్పుతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలం వేలమర్రి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన బట్టుపల్లి సుందరయ్య పంట పొలానికి నీరు అందడం లేదని ఎండుతున్న విషయమే చూడలేక ఆవేదంతో ఎండుతున్న పొలాల్లో తన ద్విచక్ర వాహనంతో తిప్పడం జరిగింది. దీంతో వాహనం తిప్పుతున్న సంఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. గతంలో ఎస్సారెస్పీలో ద్వారా నీటినందించి చివరి భూముల వరకు నీరు రావడంతో పంట పొలాలు సశ్యామలంగా పండినాయి అన్నారు. ఈ రబి సీజన్ తొలుత నీటినందిస్తామని షెడ్యూల్ ఖరారు చేసినప్పటికీ చివరి దశకు వచ్చేసరికి అందించకపోవడంతో పొట్ట దశలో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం ఇప్పటికే పెట్టిన పెట్టుబడులు పూర్తిస్థాయిలో నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఈ నీటి విడుదల చేయటంతో బోర్లు బావుల భూగర్భ జలాలు తగ్గి పెట్టిన పంటలు పండించలేని పరిస్థితి నెలకొందని రైతులు బాధను వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపరించిందన్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ఎల్లని స్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నీటి విడుదల లో సరైన నిర్ణయం తీసుకొని రైతులకు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కమిటీ సభ్యులు ఏకగ్రీవం



చిలుకూరు 9 మార్చి ప్రభాతవార్త

గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీని కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ యూత్ అధ్యక్షులుగా కందుకూరి రాకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ రహీం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యక్షులు ఎస్కే రఫీ. గోపి కార్యదర్శి గజ్జి నవీన్. లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి పుల్లారావు ఎస్.కె సొందోమియా గుండు వెంకటేశ్వర్లు గంగిరెడ్డి నాగిరెడ్డి కొల్లు నాగయ్య నూక పొంగు గురవయ్య మల్లెపుంగు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## గడప గడప లక్ష్మీ నరసింహునికి పూజలు

మునగాల మార్చి 9 ప్రభాతవార్త



మండల పరిధిలోని కలలో రేపాలలో లక్ష్మీ న్ర సి ం హ ని బ్రహ్మోత్సవాల్లో భాగంగా సిరిపురం నుండి రేపాల గ్రామానికి ఆదివారం వచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు సారి రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పురవీధుల గుండా లక్ష్మీ నరసింహున్ని తిప్పడంతో గడపగడప పూజలు అందుకున్నారు. వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహించే క్రమంలో గ్రామంలో సందడి వాతావరణం లో భక్తులు వాయిద్యాల మధ్య కోలాటం మధ్య సిరిపురం నుండి రేపాల కు వచ్చిన లక్ష్మీ నరసింహున్ని ఆలయానికి చేర్చారు. ఈ ఉత్సవాల్లో గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది.




## మన ఊరు మహాలక్ష్మి వినూత్నమైన కార్యక్రమం



అనంతగిరి మార్చి 09 ప్రభాత వార్త:

మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకొని మన ఊరి మహాలక్ష్మి వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి పాల్గొని మన ఊరు మహాలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఆడపిల్ల పుడితే భయపడే రోజుల్లో గ్రామస్తులు మన ఊరి మహాలక్ష్మి అనే కార్యక్రమం ద్వారా గ్రామంలో మొదట ఆడపిల్ల పుడితే 20 వేల ఆర్థిక సాయం అందించడం హర్షించదాయకమైన విషయమని అన్నారు. గ్రామస్తులు విరాళాల ద్వారా నిధిని సేకరించి ఆడపిల్లకు ఇవ్వడం అనే ఆలోచన రావడం, అమలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. గోండ్రియాల గ్రామాన్ని ఆదర్శంగా ప్రతి గ్రామం తీసుకోవాలని అన్నారు. సీఐ రజిత రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు సిఐ రజిత రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి తో పాటు గ్రామానికి చెందిన పలువురు మహిళ ఉద్యోగులను, మహిళను శాలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యడ్లపల్లి రామారావు, కలకొండ బుచ్చిరాములు, భట్ట వలరాజు, మాగి కనకయ్య, మెటికల నాగేశ్వరరావు, నెల్లూరి నరేష్, పోస్ట్ రమాదేవి, ఏపూరి బ్రహ్మం, ఏపూరి ముత్యాలరావు, చుంచు లక్ష్మి, ఏపూరి ఉపేందర్, ఆదిమళ్ళ రాంబాబు, దారెల్లి వేణు, నెల్లూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ తర్వాతే గ్రూప్ 1,2,3 ఫలితాలు విడుదల చేయాలి

నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలతో పాటు అన్ని రకాల ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలుపుధల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయడంతో పాటు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండా రిజర్వేషన్లు కేటాయించకుండా ఉద్యోగ నియామక ఫలితాలను విడుదల చేయడంతో మాదిగ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే ఉద్యోగ నియామక ఫలితాలు విడుదల చేయాలని అప్పటివరకు ఫలితాల విడుదలను నిలుపుదల చేయాలని కోరుతున్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో నిరాహార దీక్షలు చేపట్టినట్లు నాయకులు పేర్కొన్నారు.

## బస్సు నడపాలని వినతి

నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త:

సిరిపురం నుండి బరాకత్ గూడెం మీదుగా కోదాడకు గోల్ బస్ నడపాలని ప్రజలు కోరుతున్నారు. నిత్యం ఎంతోమంది విద్యార్థులు, ప్రయాణికులు కోదాడ, మండల కేంద్రమైన నడిగూడెం వెళ్లి వస్తుంటారు. బస్సు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. గోల్ బస్ నడిపితే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. మండలంలో ఎన్నో గ్రామాలు పల్లె వెలుగు బస్సుకు దూరమయ్యాయి అన్నారు. సమయానికి బస్సులు లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. గ్రామాలకు రహదారుల సౌకర్యం ఉన్నప్పటికీ బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి

# సాహిత్య సృజనలో మేటి తూర్పు మల్లారెడ్డి ఆచార్య లక్ష్మీనారాయణ

*భువనగిరి రూరల్ మార్చి 9 ప్రభాతవార్త*

:తెలుగు సాహిత్య సృజనలో తనదైన ప్రతిభను చాటుతూ వచ్చే తరాలకు మార్గదర్శిగా నిలిచిన గొప్ప కవి డాక్టర్ తూర్పు మల్లారెడ్డి అని ఆచార్య లక్ష్మీ నారాయణ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ఎస్.ఎల్ ఎన్. ఎస్ డిగ్రీ కళాశాలలో జరిగిన డాక్టర్ తూర్పు మల్లారెడ్డి శతకం, యాదగిరి నరసింహ శతకం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేసి ప్రసంగించారు. తెలుగు భాషా సాహిత్యాల బోధనలో తన విద్యార్థులను గొప్పగా తీర్చి దిద్దిన ఘనత మల్లా రెడ్డిదని, కవిత్వం రాసినా,విమర్శ రాసినా, ఉపన్యా సం ఇచ్చినా అందులో ఆయన ప్రత్యేకత ఉంటుందన్నారు.కళాశాల గౌరవ కార్యదర్శి డాక్టర్ టి. ఎన్.వంశ తిలక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎన్.శ్రీనివాస్,శతావధాని డాక్టర్ మలుగ అంజయ్య,ప్రఖ్యాత



పద్యకవులు దోరవేటి చెన్నయ్య,డాక్టర్ నలవోలు నరసింహా రెడ్డి,దేవినేని అరవింద రాయుడు, వాకిటి రాంరెడ్డి, గుమిడెల్లి వెంకన్న, రెబ్బ మల్లికార్జున్, విశ్రాంత ప్రధానాచార్యులు శ్రీనివాస్,రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులు బుచ్చయ్య ,సామ మల్లారెడ్డి ,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకిర్యాల జై భీమ్ ప్రజాసేవ అధ్యక్షునిగా నాగరాజు

*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త:*

మండలంలోని వెంకిర్యాల జై భీమ్ ప్రజాసేవ గ్రామ శాఖ అధ్యక్షునిగా కుంభం నాగరాజు ముదిరాజ్ ను నియామకం చేస్తూ నియామక పత్రాన్ని ఆదివారం ప్రజాసేవ రాష్ట్ర అధ్యక్షులు బీరం సతీష్ కుమార్ అందజేశారు. ఉపాధ్యక్షులు గా భీరం శివుడు కార్యదర్శి బి లింగస్వామి కోశాధికారి నకీర్త భాస్కర్ లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా భీరం సతీష్ కుమార్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సమస్యల పైన ముఖ్యంగా నిరుద్యోగ యువత పక్షాన పోరాటాలు చేయడమే జై భీమ్ ప్రజాసేవ ఆవిర్భవించింది అని గుర్తు చేశారు. గ్రామ గ్రామాన గ్రామ కమిటీలు మండల కమిటీలు జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి ప్రజాస్వామికబద్ధంగా రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా పోరాటం చేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన వెంకిర్యాల జై భీమ్ ప్రజాసేవ అధ్యక్షులు కుంభం నాగంాజు మాట్లాడుతూ నాపై నవ్మకంతో అధ్యక్షు నిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు సతీష్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్ లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకె ళ్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి. సందీప్ కుమార్ మండల అధ్యక్షులు బి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం

*ఆత్మకూరు(ఎం) మార్చి 9 ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన ఎలగందుల బుచ్చమ్మ, ఎలగందుల లక్ష్మమ్మ, ఎలిమినేటి యాదయ్య, ఆరే శంకరయ్య ఇటీవల మృతి చేందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరే బిక్షపతి, గడ్డం దశరథ, గట్టు శంకర్, ఎండి అజీమ్, కొండపల్లి అబ్బసాయిలు, మజ్జిగ రాంబాబు, నాతి స్వామి, బూడిద స్వామి, మజ్జిగ మల్లయ్య, కుమ్మరి మల్లయ్య, ఎలగందుల లక్ష్మణ్, మల్గా క్రాంతి, ఎండి అహ్మద్, పందాల రాజు, లోడి ప్రదీప్ పాల్గొన్నారు.

# యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ



*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త:*

మ్తండలంలోని చిన్న రావులపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు కాసుల చిన్నయాదయ్య గౌడ్ మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఆదివారం మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ రైతుబంధు కోఆపరేటర్ బొక్క జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్ లు భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గుదే శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షుడు బెజవాడ సతీష్, ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్, జనరల్ సెక్రెటరీ కొమురె నరసింహ్మా, ఎరసాని మల్లేష, మాజీ గ్రామ శాఖ కైరంకొండ ప్రభాకర్, గౌడ సంఘం ఉపాధ్యక్షుల వడకల బలరాం గౌడ్, గౌడ గౌడ సంఘం నాయకులు, సభ్యులు, వివిధ సంఘాల నాయకులు యువజన, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మంచి నీరు ఇవ్వడమే నా లక్ష్యం

*మోత్కూర్ మార్చి 9 ప్రభాతవార్త*



నిరుపేదలు కూడా శుద్ధమైన మంచినీరు తాగాలని ఏకైక లక్ష్యంతో కొండాపురం గ్రామంలో మంచినీటి శుద్ధి యంత్రానికి ఆర్థిక సాయం అందించిన ఎగమాటి రామిరెడ్డి రిటైర్డ్ ఎంఈఓ మన్నె అంజయ్య ఈ గ్రామ ప్రజలు రుణపడి ఉంటారని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి అన్నారు ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో ఎగమాటి రామిరెడ్డి 50 వేల రూపాయలు రిటైర్డ్ ఎంఈఓ మన్నే అంజయ్య 50 వేల రూపాయలను ఆర్థిక సాయం అందించి నీ మంచి నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభించారు నిరుపేదల పేదల కుటుంబాల పిల్లలకు చదువు కోసం ఆర్థిక సాయం చేయడం మంచినీటి తాగునీటికి సహాయపడడం సమాజ సేవ చేయడానికి ఎగమాటి రామిరెడ్డి ముందుకు రావడం పట్ల కొండాపురం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ౹ ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దబ్బేటి విజయ రమేష్ నీల వెంకటేశం బీసు రవి బాల గాని శీను నీల వెంకన్న మన్నె వెంకటేశు (శాంతి) బీసు శ్రీను బిసు రాము నీల రామానుజయ బాలగాని నరసింహ మన్నె రవి బాలగాని కృష్ణ మన్నె భాను నీల స్రవంతి బాలగాని సోమక్క మన్నె భాష సారగండ్ల జగన్నాథం గ్రామ పుర ప్రముఖులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల ,మార్చి 9 ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన అల్వాల మల్లయ్య కుంటుంబాన్ని బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో పరామర్శించారు.. ఈ సందర్భంగా కుటుంబానికి రూపాయలు ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు బుక్క చంద్రశేఖర్, బిజెపి మండల జనరల్ సెక్రటరీ పింగళి విజయ రెడ్డి , బిజెపి మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు కాళి శ్రీను ,గ్రామ శాఖ అధ్యక్షులు అల్వాలా మధు ,బిజెపి నాయకులు లగ్గాణి యాదగిరి గౌడ్ , పోచంపల్లి శ్రీకాంత్ , చంద్రగిరి సోమన్న , గొల్లపల్లి సురేష్ , మహ్మద్ వజీర్ , ఆల్వాలా సునిందర్ , ఆల్వాల ప్రవీణ్, పాల్వాయి శ్రీకాంత్, అల్వాల సనిందర్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగసభకు తరలి వెళ్ళిన పద్మశాలిలు

*ఆత్మకూరు(ఎం) మార్చి 9 ప్రభాత వార్త:*

నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే అఖిల భారత పద్మశాలి సంఘం 17 వ బహిరంగ సభలకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఆదివారం ఈ సభకు ఆత్మకూరు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున పద్మశాలి సంఘం సభ్యులు తరలి వెళ్ళినారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్, యాదగిరి, ఉదయ్ కుమార్, నల్ల నరసయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో ఎగమాటి రామిరెడ్డి మజీద్ ఏ నూరుకు ఆర్థిక సాయం

*మోత్కూర్ మార్చి 9 ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని మజీద్ ఏ నూరు ప్రాంగణంలో షెడ్డు నిర్మాణం కోసం ప్రముఖ వ్యాపారవేత్త ఎగమాటి రామిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి తో కలిసి 1,50,000 ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు ఈ సందర్భంగా మజీద్ కమిటీ సభ్యులు ఎగమాటి రామిరెడ్డిని కలిసి ప్రాంగణంలో షెడ్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలిపారు వెంటనే స్పందించిన ఎగమాటి రామిరెడ్డి 1,50,000 ఆర్థిక సాయం అందించారు పైళ్ల సోమిరెడ్డి గారు మాట్లాడుతూ:"సమాజంలో అర్థవంతమైన మార్పు రావాలంటే మనం ముందడుగు వేయాలి. రాంరెడ్డి గారు చేసిన సహాయం చాలా గొప్ప విషయం. ఇది ఇతరులకు ప్రేరణగా నిలుస్తుంది." అని అన్నారు!! ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి శీ సమిరుద్దీన్, మునీరుద్దీన్,ఎండి ఖలీల్,ఎండి !! షాకిరుద్దీన్, జహంగీర్ పాషా, జానీ, అమీర్, అబ్బాస్, అలీముద్దీన్, ఖయ్యూం, షరీఫ్, ఖదీర్, ఇమ్రాన్,సలీం, పాల్గొని రాంరెడ్డి, సోమిరెడ్డి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు





# నియోజకవర్గ ప్రజలకు కంటి సమస్యలు లేకుండా చేస్తా

## ..ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**నాంపల్లి,9మార్చి,ప్రభాతవార్త:**

మునగోడు నియోజకవర్గ ప్రజలకు కంటి సంబందిత సమస్యలు లేకుండా చేయడమే తమ లక్ష్యమని,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి,ఫినిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య కంటి వైద్య శిభిరాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.నియోజకవర్గంలోని ప్రతి మండలంలో కంటి వైద్య శిభిరాలను ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు. గ్రామాలలో వారం రోజులుగా విస్తృతంగా ప్రచారం చేయడంతో ప్రజలు క్యాంపుకు భారీగా తరలి వచ్చారు.కంటి పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలవద్దకు ఎమ్మెల్యే వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కొంతమందికి అద్దాలు,అదేవిదంగా కంటి సమస్య తీవ్రంగా ఉన్నవారికి డాక్టర్లు ఆపరేషన్ రిఫర్ చేశారు.క్యాంపుకు వచ్చే ప్రజలకు రవాణా సౌకర్యంతోపాటు భోజనం ఏర్పాటు చేశారు.వేసవిదృష్ట్యా ప్రజలు నీటిని పొదుపు చేయాలని ,ప్రతి ఒక్కరూ బాధ్యతగా నీటి వృధాను అరికట్టాలని అన్నారు.అధికారులు గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా పర్యవేక్షించి ,ప్రజలకు అందుబాటులో



ఉండాలని,త్రాగునీటి సమస్యకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి,మాజీ జెడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎరెడ్ల రఘుపతిరెడ్డి,మాజి ఎంపిపి పూల వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు,పానుగంటి వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు,గజ్జల శివారెడ్డి,శీలం జగన్‌మోహన్‌రెడ్డి,కుంభం కృష్ణారెడ్డి,చాంద్‌పాషా, నారాయణ రెడ్డి,దుర్గయ్య,కొండల్,తదితరులు పాల్గొన్నారు.




# ఉకొండి గురవయ్య గౌడ్ మృతి బాధాకరం

**చింతపల్లి,9మార్చి,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకుడు ఉకొండి యాదగిరి గౌడ్ తండ్రి ఉకొండి గురవయ్య గౌడ్ మృతి బాధాకరమని బిఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం పోలేపల్లి రాంనగర్ గ్రామంలో గురవయ్యగౌడ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట ముద్దు జోగయ్యగౌడ్,మర్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్,మొగుదాల శంకర్‌గౌడ్,ఉకొండి బ్రదర్స్,నాయకులు ,తదితరులు ఉన్నారు.

# డొంకదారిలో బైక్‌పై ఎమ్మెల్యే చెరువుల పరిశీలన

**మునుగోడు, 9మార్చి,ప్రభాతవార్త:**



బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టునుండి మునుగోడు మండలంలోని చెరువులను నింపడానికి తన సొంత డబ్బులతో కిలోమీటరు మేర కాలువ తవ్వించి కృష్ణా జలాలతో చెరువులను నింపుతున్నారు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.మండలంలోని రత్తిపల్లి,బీరెల్లిగూడెం,పులిపలుపుల గ్రామాలకు సాగునీరు అందించే పులిపలుపుల చెరువులోకి కృష్ణ జలాలు చేరడంతో,జలాలకు ప్రజలతో కలిసి ఆదివారం పూజలు చేశారు.అనంతరం బైక్‌పై డొంకదారిలో కృష్ణ జలాలు పారుతున్న ప్రాంతంతోపాటు చెరువులోకి నీరు ఎలా చేరుతున్నాయో పరిశీలించారు. చెరువుకట్టవద్దనుండే ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి వీలైనంత త్వరగా చెరువులు నింపేలా నీటిని పెంచాలని అన్నారు.ఇప్పటికే భూగర్భ జలాలు కనిష్ట స్థాయికి పడిపోతున్న తరుణంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో గ్రామాలలోకి సాగు,తాగు నీటికి ఇబ్బందులు కలగకుండా కృష్ణాజలాలతో చెరువులు నింపుతుండటంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఆయా గ్రామాల ప్రజలు.

# రైతు భరోసాను వెంటనే అమలు చేయాలి

**చండూరు,9మార్చి,ప్రభాతవార్త:**



మునుగోడు నియోజకవర్గంలో టిడిపి బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని టి టిడిపి మునుగోడు నియోజకవర్గ నాయకులు అప్పనబోయిన అంజయ్య యాదవ్ అన్నారు.ఆదివారం ఆయన చండూరులోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో టిడిపి బలమైన పార్టీగా ఏర్పడుతుందని ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షలు రుణమాఫీ చేయాలని ,అలాగే రైతు భరోసా వెంటనే అమలు చేయాలని ,అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# అడుగంటుతున్న భూగర్భజలాలు

**మర్రిగూడ,9మార్చి,ప్రభాతవార్త:**



భూగర్భ జలాలు మెల్లమెల్లగా అడుగంటుతుండటంతో రైతులు వేసుకున్న వరి పంటలు ముఖం చాటేస్తున్నాయి.మూలుగుతున్న నక్కపై తాటికాయ పడ్డట్టు ...ఆరుగాలం పండించి చెమటోడ్చుతున్న రైతన్నకు ఈ సీజన్‌లో వరి పొలాలకు సరైన నీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వరి పంటలే కాకుండా శ్రీ గంధం,ఆరుతడి పంటలు కూడా ఈ వేసవిలో ఇబ్బందులను ఎదుర్కోవలసిన పరిస్థితి తీవ్రంగా ఉంటుందని రైతులు వాపోతున్నారు.వరి పంటలు పొట్టకొచ్చినాయని ,మరో 45 రోజులు ఖచ్చితంగా సరైన అందకపోతే తాము నష్టపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.ఈ విషయంపై వ్యవసాయ అధికారులను వివరణ కోరగా,ఎరుగండ్లపలిన,కుదాబక్షిపల్లి ,కొట్టాల క్లస్టర్లలో 80నుండి 100 ఎకరాలకు పైగా బోర్లనుండి నీరు సరిగ్గా అందక ఎండు ముఖం పట్టినట్లు రైతులనుండి ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.అంతేకాక దీనికి తోడుగా అడపాదడపా కరెంటు రావడంతో మరింత ఇబ్బందికి గురువుతున్నట్లు రైతులు వాపోతున్నారు.

# బ్రహోత్సవాలలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**చండూరు,9మార్చి,ప్రభాతవార్త:**

చండూరు పట్టణంలోగల మార్కండేశ్వరస్వామి,వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న యాదవ్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు,వీరబ్రహ్మేంద్ర ఆలయ కమిటీ చైర్మన్ సంకోజు బ్రహ్మం,ఉభయ ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు నగేష్,మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం,మాజీ కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్,గుర్రం భిక్షమయ్య,గంజి వెంకటేశం,గండూరి జనార్ధన్,బూతరాజు దశరథ,కారింగు రామ్మూర్తి,ఇరిగి వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.



# పున్న కైలాస్ నేతకు ఎమ్మెల్సీపదవి ఇవ్వాలి

**చండూరు,9మార్చి,ప్రభాతవార్త:**



టిపిసిసిఅధికారప్ర తి నిధి ,తెలం గాణ విద్యార్థి ఉ ద్యమ ం కారుడు ఎ ్పన్న కైలాస్ నేతకు ఎమ్మెల్యే క ోట ాలో ఎమ్మెల్సీ పదవి ఇవా ్వలని కాం గ్రెస్‌పార్టీ ఎస్ ్సడిపా ార్ట్‌మెంట్ నల ్లగొండజిల్లా వైస్ చైర్మన్ ,ఇ ం ది రమ్మ గ్రామ కమిటీ సభ్యులు క ుం ్ప పాటి గణేష్ అన్నా రు .కా ం గ్రెస్‌పార్టీ అధి షా ్టనం పద ్మశ ాలిసామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉధ్యమకారుడు ,స్వరాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసి,తెలంగాణ ప్రజలకోసం నిరంతరం పాటు పడినటువంటి వ్యక్తి కైలాస్‌నేతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరారు.ఆయన తెలంగాణ ఉధ్యమం కోసం కృషి చేశారని,అదేవిదంగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి విస్తృతంగా కృషి చేశారని తెలిపారు.

# గర్షకోటి సావిత్రముకు నివాళులర్పించిన దైద రవీందర్

**నకిరేకల్ ప్రభాతవార్త.**

మార్చి 9 ఆదివారం నాడు నకరికల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రాముఖ్య వ్యాపారవేత్త బ్రహ్మదేవర రామ్ మూర్తి మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మరియు నకిరేకల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఘర్ష కోటి సైదులు మాతృమూర్తి దర్శకోటి సావిత్రమ్మకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యలను ఓదార్చి దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కనకదుర్గ దేవాలయ వార్షికోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

*చిట్యాల, మార్చి 9, ప్రభాతవార్త*



స్థానిక కనకదుర్గ దేవాలయ 22వ వార్షిక మహోత్సవాలు 15 వ తేదీ శనివారం నిర్వహించనున్నరు. వార్షికోత్సవానికి సంబంధించిన కరపత్వాన్ని ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఏ వార్షికోత్సవములను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, వనమా నిఖిల్ కుమార్, రుద్రారపు లింగయ్య, కాంగ్రెస్ నాయకులు బొబ్బల రామ్ రెడ్డి, కర్నాటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తుల అండగా ప్రభుత్వం ఉంటుంది

*చిట్యాల, మార్చి 9, ప్రభాతవార్త*



కుతులవృత్తులు అంతరించి పోకుండా వారికి రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తుల పై ఆధారపడి జీవించే వారికి సహాయ సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం చిట్యాల పట్టణ కేంద్రంలో జరిగిన కుల వృత్తుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కులవృత్తులు నేటి ఆధునిక కాలంలో అంతరించిపోయే ప్రమాదం ఉందని వాటిని పరిరక్షి ంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కులవృత్తులు ఆధారపడి జీవించే వారికి తగిన ప్రోత్సాహకాలు, సహాయ సహకారాలు అందజేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే కులవృత్తులు ఆచరించే ప్రతి ఒక్కరూ ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, కుల వృత్తి దారుల సంఘం అధ్యక్షులు పోకల రమేష్, గౌరవ అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, నాగిళ్ల లక్ష్మణరావు, దాసరి స్వామి, సిలువేరు యాదగిరి, ప్రకాష్, కనకదుర్గమ్మ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ బోడ స్వామి, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, ఎర్పుల పరమేశ్, బొబ్బల రామ్ రెడ్డి, బట్టు ఐలేశ్, కుక్కల మోహన్ తదితరులు ఉన్నారు.

# ఆంజనేయస్వామి గుడిలోని సీతారాముల వారికి ఒడి బియ్యం

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 9*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల కడపర్తి రోడ్ లోని శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ సీతారాముల వారికి ఓం నమశ్శివాయ శ్రీ మాత్రే నమః సహస్రదుర్గ మనసారే మనసారా ఆదివారం రోజు ఉదయం 8 .30 నిమిషాలకు కొండ పద్మ పాండు ఇంటి నుండి మార్కెట్ రోడ్డు ఆంజనేయ స్వామి టెంపుల్ సీతారాముల వారికి ఒడిబియ్యం సమర్పించడం జరిగింది కనకదుర్గ గుడి సభ్యులందరం కూడా ఒడి బియ్యం సమర్పించడం జరిగింది గుడి చైర్మన్ పైల శశిధర్ రెడ్డి కనకదుర్గ గుడి చైర్మన్ బ్రహ్మదేవర పద్మ అధ్యక్షురాలు రావిరాల కవిత కార్యదర్శి చల్లారమ కోశాధికారి మూడు దుడ్ల వెంకటలక్ష్మి గరే ఝాన్సీ పందల వసంత కాసర్ల లక్ష్మి మిర్యాల ప్రభ కొండ సుజాత బొబ్బిలి సరిత మూడు దుడ్ల లక్ష్మి యశోద విజయ రామ కమిటీ నెంబర్స్ పాల్గొన్నారు తీర్థ ప్రసాదంలో వితరణ అర్చనలతో మొదలగు నవి జరిగినవి

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు తెలకుంట్ల రాజు



**నకిరేకల్ ప్రభాతవార్త. మార్చి 9** వాసవి కపుల్స్ క్లబ్ మరియు వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు సందర్భంగా నకరికల్లు లో అంగరంగ వైభవంగా లో ఆటపాటలతో శనివారం రాత్రి స్థానిక, జు లీ రీ్ౣ లో నిర్వహించి వివిధ శాఖల లో పనిచేస్తున్న ప్రభుత్వ మరియు ప్రైవేటు, మహిళా ఉద్యోగులు, గృహిణులు, మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ ఉమారాణి కృష్ణమూర్తి , , మొదలగు సుమారు 50 మంది మహిళలను వారి విశిష్టతలను, సేవలను కొనియాడి అందరినీ ఘనంగా శాలువాలతో సత్కరించుకొని, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతి ప్రధానం చేయడం, అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు తెలకుంట్ల రాజుశోభ రాణి ఉపాధ్యక్షులు బాలాజీ శ్వేతా సెక్రెటరీ శ్రీకాకోళ్ళవెంకన్న హైమావతి కోశాధికారి బ్రహ్మదేవర వేణు స్వప్నగార్లు వాసవి క్లబ్ అధ్యక్షులు గుడిపాటి రవి లక్ష్మీ ్మ , ప్రధాన కార్యదర్శి వజ్రపు సంతోష్ కోశాధికారి రేపాల మనోజ్ సాయి శ్రీ,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉప్పల వెంకటరమణ మరియు దేవరశెట్టి సత్యనారాయణ , డిస్టిక్ ఇంచార్జ్ శివకోటి ఆంజనేయులు జోన్ చైర్మన్ గుండా నరేందర్ కపుల్స్ చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి కల్యాణి సభ్యులు వీరవెల్లి రఘునాథ్ రాగ కవిత , బచ్చు శ్రీనివాస్ శ్రీదేవి దేవరశెట్టి పురుషోత్తం వైశాలి , పారేపల్లి రవి చందా కృష్ణమూర్తి విజయలక్ష్మి ్మ , మరియు వైశ్య సంఘం నాయకులు అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రావిరాల మరణం సాహితీ లోకానికి తీరని లోటు

*చిట్యాల రూరల్, మార్చ్ 09, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన సుప్రసిద్ధ టీవీ ఆర్టిస్టు, నాటక కర్త, విప్లవ రచయితల సంఘం తొలితరం సభ్యులు, ప్రముఖ కవి, బహుముఖ ప్రజ్ఞాశాలి రావిరాల బుచ్చయ్య అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఆయన మరణం సాహితీ లోకానికి తీరని లోటని సాహితీవేత్తలు, రచయితలు, కవులు ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్య రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ.. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నల్లగొండ జిల్లా విరసం అధ్యక్షులుగా పనిచేస్తూనే నిబద్ధతతో ఎన్నో కవిత్వాలను రాశారు. 1964లో చిందు రామవ్వ నవల, 1977లో విముక్తి పథం గ్రంథంతో పాటు ఆయన రాసిన అనేక కథలు, నాటకాలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. నాటి నుండి కథలు, నాటకాలు రాయడమే కాకుండా టీవీ ఆర్టిస్టుగా, నాటక కర్తగా ప్రసిద్ధి పొందాడు. వట్టిమర్తిలో చైతన్య బీజాలు నాటిన తొలి తరం రచయితల్లో రావిరాల బుచ్చయ్య ముందుండేవారని ఆదర్శ రైతు ఎదుళ్ల అంజిరెడ్డి కొనియాడారు. విప్లవ రచయితల సంఘం ఆవిర్భావ సభకు హాజరైన అతికొద్ది మంది సభ్యుల్లో బుచ్చయ్య ఒకరని, నల్లగొండ జిల్లా విరసం అధ్యక్షులుగా పనిచేసిన ఆయన కడదాకా అదే నిబద్ధతతో కవిత్వం రాశారని సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ గుర్తు చేసుకున్నారు. రావిరాల మరణం అభ్యుదయ సాహిత్యానికి తీరని లోటు అని తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ వెల్లడించారు. సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, దర్శనం అంజయ్య, మేరెడ్డి యాదగిరిరెడ్డి, వట్టిమర్తి ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నర్రా లవేందర్ రెడ్డి, బూరుగు రమేష్ తదితరులు సంతాపం ప్రకటించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.




# ప్రజా సమస్యల పరిష్కారానికై పోరుబాటకు సిద్ధం

*నకిరేకల్ ప్రభాతవార్త. మార్చి 9*



ఆదివారం రోజు నకిరేకల్ పట్టణంలో చీమల గడ్డ ఐదవ వార్డులో సిపిఎం పార్టీ పోరుబాట యాత్రలో ఇంటింటి సర్వే కార్యక్రమము చేపట్టినది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ చీమల గడ్డ ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువలు లేక పోవడం వల్ల మురికి నీరు కాలనీ ముందు నిలవడం వల్ల పందులు దోమలు వాలి అక్కడ ఉన్న ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు వెంటనే డ్రైనేజీ కాలువలను నిర్మించాలని అధికారులను డిమాండ్ చేశారు మరియు ఎస్సీ స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేక దహన సంస్కారాలు చేసిన తర్వాత స్నానాలు చేయడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నది అట్టి స్మశాన వాటికలో బోరు మరియు బోరు మోటరు స్నానాలు చేయుటకు గదులు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలి అదేవిధంగా ఎస్సీ కాలనీలో ఇండ్లు ఇళ్ల స్థలాలు లేక చాలామంది ఒకే ఇంటిలో ఇద్దరు ముగ్గురు అన్నదమ్ములు ఒకే ఇంటిలో నివాసము ఉంటున్నారు అట్టివారికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అదేవిధంగా ఎస్సీ కాలనీ ముందు కరెంటు వైరు ఇండ్ల పై నుండి ఉన్నాయి వీటి ద్వారా గాలి ద్వారము వచ్చినప్పుడు కరెంటు వైర్లు ఒకటి ఒకటి రాసుకొని మెరుపులు ఇళ్లపై పడుతున్నాయి ఇక్కడి ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు కావున వీటిని వెంటనే తొలగించాలని అధికారులను డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు మరియు ఒంటెపాక కృష్ణ ఏర్పుల రాజేశ్వర్ నాగార్జున మర్రి వెంకటయ్య వంటపాక జమదగ్ని ఒంటెపాక రేణుక ఒంటెపాక శ్రావణి బుడిగే సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ ఘర్షకోటి సైదులు మాతృమూర్తి సైదమ్మకు నివాళులు

*నకిరేకల్ ప్రభాతవార్త. మార్చి 9*

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు కౌన్సిలర్ గర్శకోటి సైదులు మాతృమూర్తి గర్శకోటి సావిత్రమ్మ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు..నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 04వ వార్డుకి చెందిన పల్స సోమయ్య గారు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చినకిరేకల్ పట్టణానికి చెందిన బ్రహ్మదేవర రాంమూర్తి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ చౌ గోని రజిత శ్రీనివాస్ గౌడ్ గాజుల సుకన్య శ్రీనివాస్ పన్నాల శ్రీనివాసరెడ్డి సైదులు గౌడ్ బిక్షం రెడ్డి లింగాల వెంకన్న రాజు గంగాధర్ వెంకటశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# కుంటలు,చెరువులు కబ్జా నుండి కాపాడే నాథుడెవరు

...ప్రభుత్వ గుర్తింపు పొందిన కుంటలు మాయం
..గ్రామాలలో సాగు,త్రాగునీరు లేక ప్రజలు అవస్థలు
...కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న అధికారుల అలసత్వం
...జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని మండల ప్రజల విజ్ఞప్తి

*మునుగోడు,9మార్చి,ప్రభాతవార్త:*
మన చుట్టూ ఉన్న చెట్లు, చేమలు, కుంటలు, చెరువులు, వాగులు వంకలు ఇవన్నీ ప్రకృతిలో భాగమే..అవి మనకు జీవనాధారంగా రక్షణ కవచమై కాపాడుకుంటూ వస్తున్నాయి.వీటిని మనం జాగ్రత్తగా వినియోగించుకుంటూ జీవనం సాగించాలి.కానీ మనిషి తన స్వార్థబుద్ధితో బాధ్యతలు మరిచిపోయి ప్రకృతిని రక్షించకుండా వివిద రకాలుగా వినాశం చేస్తున్నాడు. ఫలితంగా ఒన్నో అవస్థలు పడుతున్నాడు.ఇందులో భాగమే మనుషులు అడ్డగోలుగా కుంటలు,చిన్నచిన్న చెరువులను చరబట్టి కబ్జాలు చేయడమే....

గొలుసుకట్టు చెరవులద్వారా ఒక ఊరుచెరువు నిండి అలుగు పోస్తే ఆ వృధా నీరు మరో ఊరిలోని చెరువు,కుంటల్లోకి వెళ్లేందుకు అనుబంధంగా ఏఎమ్మార్పి కాలువలను తవ్వారు. ఈ కాల్వల ద్వారా ఎగువభాగంలో చెరువు, కుంటల్లోకి తూముల ద్వారా చేరవేసిన నీళ్లు వాగులు వంకలద్వారా పారుకుంటూ దిగువ ప్రాంతంలోని సాగునీటి వనరులు నింపుతున్నాయి.దీంతె వివిద గ్రామాల్లో ఉన్న చెరువులు,కుంటలు జలాలతో నిండి గ్రామాల్లో తాగు, సాగునీటి ఇబ్బందులు లేకుండా జలమే ప్రాణకోటికి జీవాధానం, చెరువులు కుంటలూ అన్నిటికీ మూలాధారం అనే నినాదంతో ఆనాటి కాక తీయుల కాలంలో రాణి రుద్రమదేవి పాలనలో అప్పటి ప్రధాన రంగమైన వ్యవసాయం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లింది.సాగు త్రాగు నీటతి కొరత లేకుండా సువిశాలమైన చెరువులు ,కుంటలను తవ్వించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 2007లో 100 ఎకరాల ఆయకట్టులోపు ఉన్న చెరువులను ,కుంటలను పంచాయతీరాజ్ శాఖ నుంచి నీటిపారుదలశాఖకు అప్పటి ప్రభుత్వం బదిలీ చేయగా, కుంటలు, చెరువుల ఆయకట్టు విస్తీర్ణం ప్రస్తుతం ఏ దశలో ఉంది..ఎంత ఆక్రమణకు గురైంది తదితర వివరాలను స్వీకరించింది.ఇలా 44 అంశాలతో సమాచారం మొత్తం క్రోడీకరించి నీటి పారుదలశాఖ సమగ్ర రికార్డులను తయారు చేసింది. కాగా అధికారులు అలసత్వం,పాలకుల పర్యవేక్షణ లోపంతో నల్లగొండ జిల్లా మునుగోడు మండలం లోని అన్ని గ్రామాలలో ఆక్రమణ దారులు రెచ్చిపోతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో నీటిపారుదల శాఖ ఆధీనంలో మొత్తం 102 కుంటలు ఉన్నాయి.ప్రతి కుంటకు యూనిక్ ఐడి,జియో ట్యాగ్ ఏర్పాటు చేశారు.గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వారా నీటి నిల్వ,జీవన మనుగడ కోసం తాగు,సాగునీరు కోసం పర్యావరణ సమతుల్యం కోసం, పక్షుల, జంతువుల మనుగడకోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి కుంటలు,చిన్న చిన్న చెరువులు పున రుద్ధరణ చేశారు. కానీ నేడు మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ రైతుల సాగు,ప్రజల తాగునీటి అవసరాల కోసం పూర్వకాలంలో ఏర్పాటు చేసిన గొలుసుకట్టు కుంటలన్నీ మాయమై పోతున్నాయి. ఎకరాలలో ఉన్న కుంటలు కుచించుకుపోయి చిన్నపాటి బొందలుగా మారి గ్రామ రూపు రేఖలు మారిపోయాయి. ఎవరి ఇష్టానుసారంగా వారు కుంటలను ఆక్రమించుకొని కబ్జాదారులు సాగు చేస్తున్నారు.దీనివల్ల కుంటలు,చెరువుల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది.వర్షాకాలంలో చెరువులు ,కుంటలలో నీరు నిల్వలేని పరిస్థితి ఏర్పడింది.తద్వారా భూగర్భ జలాలు తగ్గిపోయి సాగు,త్రాగు నీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు.గ్రామాలలో ఎక్కువగా గ్రామాలను పరిపాలించిన మాజీ ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ ఉద్యోగస్తులు ఎక్కువ మొత్తంలో కుంటలను ,చెరువులను కబ్జాలు చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అంతటితో ఆగకుండా ఇండ్ల నిర్మాణాలు కూడా చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం గుర్తింపు పొందిన కుంటలు సైతం మాయమవుతున్నా రెవెన్యూ అధికారులు ,నీటిపారుదల శాఖ అధికారులు చూసి చూడనట్లుగా అలసత్వం వహిస్తున్నారని మండల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ కబ్జాలకు గురైన చెరువులు,కుంటలపై చొరవ చూపి భూగర్భ జలాలు అడుగంటకుండా కుంటలను కాపాడాలని ,సాగు,త్రాగు నీరు సమృద్ధిగా అందేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తిరుమలనాథ స్వామి అనుగ్రహముతో ప్రజలు సంతోషంగా ఉండాలి

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,
ఎమ్మెల్యే వేముల వీరేశం!!
ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి!!
తిరుమలనాథ స్వామికి పట్టువస్త్రాలు సమర్పించి..
ప్రత్యేక పూజలు



*చిట్యాల రూరల్, మార్చ్ 09, ప్రభాతవార్త :*
ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక పరివర్తన చెందుతుందని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి తిరుమలనాథ స్వామి అనుగ్రహముతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా ఆదివారం నిర్వ హించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆలయానికి చేరుకోగానే అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శాలువాలు కప్పి స్వామివారి వేదాశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావనతో నడుచుకోవాలని పేర్కొ న్నారు. దేవాలయాల అభివృద్ధికి తమవంతు సహకారం ఎప్పుడూ ఉంటుం దన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరు కున్నట్లు తెలిపారు. అనంతరం ఆ గ్రామంలోని 11వ వార్డులో ఎంజీఎన్ఆర్ జీఈఎస్ నిధులు రూ. 5 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, దేవస్థానం అధ్యక్షుడు ఓర్సు రాజ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, నాయకులు అంతటి నర్సింహా గౌడ్, మారగోని రమేష్, అంతటి వెంకటేష్, ముద్దసాని రమణారెడ్డి, బండ రాజు, గోపగోని నర్సింహా, గోలి గణేష్, బట్టు అయిలేష్, అద్దెల లింగారెడ్డి, చెరుకు స్వామి, ఆవుల సుందర్, గంగాపురం భాస్కర్, తెల్సూరి సైదులు, రాచమల్ల జానయ్య, ఏర్పుల నర్సింహా, జెల్లా నర్సింహా,నీలకంఠం రాజు, సప్పిడి యాదగిరి, సాగర్ల నాగరాజు, కాటం గణేష్, తెల్సూరి శ్రీకాంత్, సత్తిరెడ్డి, మైల మధు తదితరులు పాల్గొన్నారు.



# అక్షయ స్టార్ హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 9*
నార్కట్‌పల్లి గ్రామ శివారులో జాతీయరహదారి 65పై నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ స్టార్ హోటల్‌ను నకిరేకల్ శాసన సభ్యులు వేములవీరేశం ఆదివారం ప్రారంభించి నిర్వాహకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.దినదినాభివృద్ధిగా ఎదగాలని, వినియోగదారులకు మంచి ఆహారాన్ని సేవలను అందించాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



## నల్లగొండ వార్త

# వన మహోత్సవ్ అవార్డు అందుకున్న డాక్టర్ శోభారాణి

*నల్గొండ.ప్రభాతవార్త మార్చి 9*



తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చగా మార్చే వనమహోత్సవం కార్య క్రమంలో హైదరాబాద్ కు చెందిన జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం విభాగం 2024వ సంవత్సరంలో అత్యధిక మొక్కలు నాటి వాటిని సంరక్షించినందుకు గాను కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సీఐఐ) వారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ హైదరాబాద్ కోఆర్డినేటర్ డాక్టర్ శోభారాణి కి వన మహోత్సవం అవార్డును అందచేసి అభినందించింది. హైదరాబాద్ లో జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో సీఐఐ తెలంగాణ స్టేట్ చైర్మన్ డి.సాయి ప్రసాద్ డాక్టర్ ఎస్ శోభారాణికి ఈ అవార్డు ను అందజేశారు. ఈ సందర్భంగా జేఎన్టీయూహెచ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ హైదరాబాద్ కోఆర్డినేటర్ ఎస్ శోభారాణి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విరివిగా కార్యక్రమాలు చేస్తూ, పెద్దయెత్తున మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం వల్ల గత మూడు సంవత్సరాలుగా తాము అవార్డులను అందుకుంటున్నామని చెప్పారు. జేఎన్టీయూ కళాశాల ఇచ్చిన ప్రోత్సాహంతోనే అవార్డులు సాధ్య మయ్యాయని తెలిపారు. దీనికి సహకరించిన జేఎన్టీయూ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్ గార్లకు మరియు సిఐఐ విభాగానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. సీఐఐ నుంచి వన మహోత్సవం అవార్డు అందుకున్న డా. శోభారాణీ ని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మ బోయిన కేశవులు ముదిరాజ్ అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపుకు డా. శోభారాణి చేస్తున్న కృషిని నేటి తరం విద్యార్థులు, యువత గుర్తుచేసుకుని ఆమె చూపిన మార్గంలో పయనించాలని కోరారు.

# తెలంగాణకే గర్వకారణం

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 9** సేవారంగంలో విశేష సేవలనందించి లండన్ యునివర్సిటీ వారినుండి వండర్ బుక్ ఆఫ్ రికార్డును అందు కోవడం తెలంగాణకే గర్వకారణమని అన్నారు తెలంగాన జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ఆదివారం నకిరేకల్ నియోజకవర్గ జాగృతి ఇంచార్జ్ నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.జి.లింగం గౌడ్ ఇటీవలి తమ సంస్థకు వచ్చిన వండర్ బుక్ ఆఫ్ రికార్డుతో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి సంస్థ సేవలను వివరించారు.సంస్థ సేవలను తెలుసుకున్న ఆమె ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.నేస్తం స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్న లింగస్వామి తెలంగాణమీద ప్రేమతో తన పేరులోనే టిజి పెట్టుకున్నారు.2017లో ఎంఎస్‌డబ్ల్యు పిహెచ్‌డి పొందిన ఆయన తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను 2019లో నార్త్ ఢిల్లీ నుండి జాతీయ సేవా పురస్కారాన్ని, గోల్డ్ మెడల్‌ను పొందిన లింగస్వామి ఇప్పటివరకు 750 మంది పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించడంతో పాటు 370 జాతీయ పురస్కారాలను అందుకోవడం చాలా సంతోషకరంగ ఆఉందని ఆమె మెచ్చుకున్నారు. లింగస్వామి కుమారుడు తారక్, సూర్యలను అభినందించి ఆశీర్వదించారు. సంస్థ కార్యక్రమాలను తోడ్పాటును అందిస్తానని అన్నారు.



# అడుగంటుతున్న భూగర్బ జలాలు

## వేసవి ప్రారంభంలోనే సాగునీటికి ఇక్కట్లు

## పంటలను కాపాడుకోవడానికి ట్యాంకర్లను ఆశ్రయిస్తున్న రైతులు

*రామన్నపేట, మార్చి9 ప్రభాతవార్త*

వేసవి కాలం ప్రారంభంలోనే భానుడి ప్రతాపానికి రైతులు ఆరుగాలం కష్టపడి కాపాడుకుంటూ వస్తున్న పంట పొలాలు నేడు ఎండిపోయే దశకు చేరుకుంటున్నాయి. కాగ భూగర్బ జలాలు అడుగంటి పోయి బోర్లు పనిచేయక సకాలంలో పంటలకు నీరు అందించలేక రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి, ఏపుగా ఎదిగిన పచ్చని వరి పంటను కాపాడుకోవడానికి మండల కేంద్రానికి చెందిన కొందరు రైతులు స్థానికంగా ఉన్న ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి తమ పంటలకు నీటిని అందిస్తున్నారు. పట్టణానికి చెందిన మహిళా రైతు మిర్యాల ప్రమీలకు రెండున్నర ఎకరాల్లో వరిని సాగు చేసుకుంటుంది. సుమారు 75000 రూపాలయను ఖర్చుచేసి సుమారు 430ఫీట్ల మేర బోరును వేయించగా నీరు పడకపోవడంతో వేసిన పంటను కాపాడుకోవడానికి ట్యాంకర్ల ద్వారా పంటకు నీరు పెడుతున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేస్తుంది. రోజుకు మూడు సార్లు ట్యాంర్‌తో నీటిని పెడుతున్నట్లు ఒక్కో ట్యాంకర్ నీటికి 800రూపాయల చొప్పున ప్రతిరోజూ 2400రూపాయలు కేవలం సాగునీటి కోసం ఖర్చు చేయాల్సి వస్తుందని ఇప్పటికైనా ధర్మారెడ్డిపల్లి కాల్వ ద్వారా రైతులకు సాగునీటిని అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుని రైతుల పంటపొలాలను కాపాడాలని ప్రమీల కోరారు.



## అంగరంగ వైభవంగా గోదాదేవి శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవం

*మేళ్లచెరువు మార్చి 9 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామ పంచాయితీ పరిధిలోగల రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆ లయంలో వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా శ్రీగోదాదేవి శ్రీకృష్ణ పరమాత్మ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీవి శ్వక్సేన ఆరాధన, పుణ్యహావచనం, రక్షాబంధనం, వివిధ హవనములు, అఖండ దీపారాధాన, అగ్ని ప్రతిష్టాపన, సుదర్శన నరసింహ హోమములు, ఎదుర్కోళ్ల మహోత్సవం, స్వామివారిని, అమ్మవారిని పట్టు వస్త్రాలతో, అనేక రకాల పుష్పమాలలతో అలంకరణ, వేద పండితుల మంత్రోచ్చరణ భక్తుల హరేకృష్ణ హరేకృష్ణ కృ ష్ణ కృష్ణ హరే హరే భక్తుల దైవనామ స్మరణ మద్య మంగళ వాయిద్యముల సందడితో శాస్రోక్తంగా సాంప్రదాయంగా జిలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, మంగళ హారతులు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు, పలు సాంస్కృతిక కార్య క్రమాలు, అన్న ప్రసాద వితరణ కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో వేదపండితులు బొర్రా రాజగోపాలచార్యులు,జనరల్ మేనేజర్,ఆలయ కమిటి చైర్మన్ ఆవుల సీతారాంరెడ్డి ఉమ దంపతులు,డీజీఎం చెరుకువాడ వెంకటేశ్వరరావు పద్మ దంపతులు,సెక్యూరిటీ డీజిఎం,ఆలయ సెక్రటరీ వెంకటేశ్వర్లు గంగాభవాని దంపతులతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సభకు తరలివెళ్లిన పద్మశాలీలు

*నేరేడుచర్ల, మార్చి 9 ప్రభాతవార్త*

పద్మశాలీల హక్కులు, ఆత్మగౌరవం, అధికారం కోసం హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే పద్మశాలి మహాసభకు ఆదివారం నేరేడుచర్ల మండల పద్మశాలి సంఘం నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్క రమాదేవి ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి కార్లలో హైద్రాబాద్ కు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో రెబ్బ రమేష్, నక్క రాంబాబు, నక్క శ్రీను, కొంగరి శ్రీను, పాపని శ్రీనివాస్, పూర్ణచంద్రరావు, యరమాథ శేఖర్, చిట్టిప్రోలు ఉపేందర్, విప్ప నాగరాజు, రెబ్బ సత్యనారాయణ, రవి తదితరులు ఉన్నారు.ఫోటో రైట్ అప్ 9 నేరేడుచర్ల 2హైదరాబాద్ పద్మశాలి మహాసభకు తరలి వెళ్తున్న నేతలు



## రంజాన్ కిట్లు పంపిణీ చేయడం అభినందనీయం

### -హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్‌షేక్

*మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త*



పవిత్ర రంజాన్ మాసంలో పలు ముస్లీం కుటుంబాలకు శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలుముందుకు రావాలని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ అర్గనైజర్, హ్యూమన్‌రైట్స్ డిఫెండర్ హమీద్‌షేక్ అన్నారు. అదివారం స్థానిక విద్యానగర్‌కాలనీలో పట్టణానికి చెందిన వ్యాపారవేత్త చిన్న శ్రీనివాస్ అర్థిక సహకారంతో అందజేసిన రంజాన్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు నిరుపేద కుటుంబాలకు బియ్యం,నిత్యావసర సరుకులను పంపిణీ చేశారన్నారు. అపదలో ఉన్న అభాగ్యులకు అపద్బాంధవుడయ్యారని, సరస్వతీ పత్రులకు తనవంతంగా అర్థిక సహకారం అందజేస్తూ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఏడాది కొంత మంది ముస్లీంకుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేస్తూ అదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. రంజాన్ ఉపవాసదీక్షలను ముస్లీంసోదరసోదరీమణులంతా భక్తిశ్రద్దలతో చేపట్టాలని అకాంక్షించారు.

## శివాజి స్పూర్తిని కొనసాగించాలి

*మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త*

యువత శివాజీ స్పూర్తిని కొనసాగించాలని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల డైరెక్టర్‌తుమ్మలపల్లి హన్మంతరెడ్డి అన్నారు. అదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెంలో శివాజీ హిందూ ఉత్సవ సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మామిడి సత్యనారాయణయాదవ్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలని కోరారు. యువత దేశ ధర్మరక్షణతో పాటు సమాజహితు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సైనికుడిగా సేవలందిస్తున్న సందీప్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలోపగడాల క్రాంతికుమార్, కందాల వంశీ, జన్నపాల శ్రీకాంత్, వంశీ, నాగరాజు, మధు, సాయి, శివ, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక, రేషన్ అక్రమ రవాణాపై నిఘా

### -శాంతిభద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తా

### -రూరల్ సిఐ నాగదుర్గాప్రసాద్

*మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త*



ప్రభుత్వ అదేశాల మేరకు ఇసుక, గంజాయి, రేషన్ అక్రమ రవాణాపై నిఘా పెంచనున్నట్లు మిర్యాలగూడ రూరల్ సిఐ పసుపులేటి నాగదుర్గాప్రసాద్ అన్నారు.మిర్యాలగూడ రూరల్ సిఐగా అదివారం బాధ్యతలను చేపట్టిన అనంతరం అయన విలేకర్లతో మాట్లాడారు. హైద్రాబాద్‌లోని మొగల్‌పుర స్టేషన్‌నుండి బదిలీపై వచ్చినట్లు చెప్పారు. అందరి సహకారంతో రూరల్ పరిధిలో శాంతిభద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తానన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై సమాచారం అందించాలని కోరారు. అన్యాయం జరిగిన వారు ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా తనను సంప్రదించాలన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన సిఐ కె.వీరబాబు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐకి ఎస్ఐలు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, సైదులు, ఎఎస్ఐ ఉమాపతిలు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు.

## ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో డప్పు ప్రదర్శన

*నేరేడుచర్ల మార్చి 9 ప్రభాతవార్త*



ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకునేరేడుచర్ల లో భారీ డప్పు ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య ఎం ఆర్ పి ఎస్ నాయకులు మన్నెపము సైదులు ఎడవెల్లి చంద్రయ్య , బచ్చలకూరి ప్రసాద్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడవెల్లి అరుణ్ పట్టణ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య కల్లూరు గ్రామం మాజీ సర్పంచ్ పల్లె పంగు నాగరాజు పట్టణ ఉపాధ్యక్షులు వింజమూరు వెంకన్న , ప్రధాన కార్యదర్శి వింజమూరు శ్రీకాంత్ కార్యదర్శి వింజమూరు శంకర్ డప్పు కళామండలి నేరేడుచర్ల మండల అధ్యక్షులు దోరాపల్లి వెంకటేశ్వర్లు బచ్చలకూరి శ్రీను ఒగ్గు వీరబాబుఇరుగు రవి మాతంగి శేఖర్ నందిపాటి హిందూజా ఎం జె ఎఫ్ నియోజకవర్గ నాయకులు ఒగ్గు విశాఖ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు వడ్లమూడి ఉపేంద్ర అధికార ప్రతినిధి అమరారపు కార్తీక్ పాత కోటి రత్నం రవి తదితరులు పాల్గొన్నారు




# రామలింగేశ్వర స్వామి వాల్ పోస్టర్, ప్రచార వాహనాలు ప్రారంభం

వేములపల్లి,మార్చ్ 09ప్రభాత వార్త

:మార్చి 12నుంచి 14వరకు వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాల సందర్భంగా ప్రతి ఏడాది హోలీ పండగ ముందు కు మూడు రోజుల నుండి జాతర కార్యక్రమం ప్రారంభమవుతుందని దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం రామలింగేశ్వర స్వామి టెంపుల్ ప్రాంగణంలో జాతరకు సంబంధించి వాల్ పోస్టర్లు, ప్రచార రధాలు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం నుండి ఆమనగల్లు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నాలుగు రోజుల పాటు జరిగే జాతర కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి దాదాపు 20 వేల మందికి పైగా నల్లగొండ,సూర్యాపేట జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు. జాతర సందర్భంగా రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీలు,ఎడ్ల పందాలుఎడ్ల పందాలు, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి మహిళా కోలాటం,డప్పు ప్రదర్శన, క్యారమ్,చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 12 న స్వామివారి గణపతి పూజ రుద్రభిషేకం,13 న స్వామి అమ్మవార్లను పెళ్లి కుమార్ని పెళ్లి కూతుర్ని చేయుట. స్వామి వార్ల కళ్యాణం, అగ్నిగుండాలు,భద్రకాళి అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. ఊరేగింపు కార్యక్రమం,జబర్దస్త్ బృందం టీమ్ ఆది,శాంతి స్వరూప్ సింగర్లచే సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ



కార్యక్రమంలో ఐఎన్టిసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, మేక మాణిక్యం,వల్లంపట్ల అబ్రహం,ఉప సర్పంచ్ కుల సైదులు, వార్డ్ నెంబర్లు మాజీ మెరుగు జానీ,పటేల్ వెంకన్న,పెరుమాళ్ళ రమేష్,బంటు సైదులు, ముండ్ల కళ్యాణ్. నార్ల అజయ్, వలంపట్ల ప్రవీణ్,ముండ్ల గంగయ్య, గోపాల్,కోల మల్లయ్య, నర్సయ్య, కోటయ్య,ఎల్. సైదులు,వీరేందర్,మిర్యాల వెంకటేశ్వర్లు,అమృతయ్య దేవాలయ కమిటీ సభ్యులు పేరుమాళ్ల జోజి,బిక్షం, సతీష్,యుగంధర్, గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

త్రిపురారం. ప్రభాతవార్త:

మండలంలోని నీలాయి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1991 1996 బ్యాచులకు చెందిన పదవ తరగతి విద్యార్థులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పరస్పరం తమ అనుభవాలను అభిప్రాయాలను పంచుకున్నారు. సుమారు మూడు దశాబ్దాల క్రితం విద్యార్థి దశలో తాము కలుసుకొని విద్యను అభ్యసించిన అనుభవాలను అవలోకనం చేసుకుంటూ ఒకే వేదికపై ప్రస్తుత పరిస్థితులను తెలుసుకునే అవకాశం కలిగినందుకు ఆనంద వ్యక్తం చేశా రు. పాఠశాలలో వృధాగా పడి ఉన్న ఆరు ప్లాంట్ ను పునరుద్ధరించేందుకు ఆర్థిక సాయం అందజేసేందుకు విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏమో విద్యార్థులు సింహాద్రి, అశోక్,



నాగిరెడ్డి, హుస్సేన్, సైదులు, దమయంతి, పుష్పలత, సుమలత,జ్యోతి, సాయిలు, శ్రీనివాస్, వినోద్, సుధారాణి, బిక్షం తదితరులున్నారు.

# హైదరాబాదుకు బయలుదేరి వెళ్లిన పద్మశాలి నాయకులు

తిరుమలగిరి మార్చి 9 ప్రభాతవార్త.

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామార్థపు మురళీ ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు మేన వెంకన్న, జిల్లా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు సూచనల మేరకు హైద్రాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరుగుతున్న అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి ఉమ్మడి మహాసభల కోసం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలము నుండి తుంగతుర్తి నియోజక వర్గ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కన్వీనర్, బి సి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం నేతృత్వం పద్మశాలియులు కదం తొక్కారు. మండలం లోని మాలిపురం,తిరుమలగిరి,తొండ,తాటిపాముల గ్రామాలనుండి పద్మశాలి కుల భాంధవ్యులు భారీ సంఖ్యలో హైద్రాబాద్ కి తరలి వెళ్ళారు. రాజ్యాధికారం లో పద్మశాలియుల వాట కొరకు ప్రభుత్వానికి తన వర్గ సంఖ్యా బలాన్ని చూపించేందుకు ఉత్సాహం తో ఉరకలు వేస్తూ పోరాటానికి సిద్ధం అయ్యారు. ఈ కార్యక్రమం లో నాయకులు మద్దూరి సోమయ్య(దాసు), దుస్స సత్యనారాయణ, వంగరి రాములు, వంగరి వెంకన్న,మద్దూరి



ఉమేష్,మద్దూరి వెంకన్న,(వకీలు),వంగరి ఉపేందర్,అమృతం రాజు,వంగరి సిద్దయ్య, వంగరి ఉమేష్, వంగరి సోమయ్య(సోమనర్సయ్య), వంగరి సోమయ్య(నర్సయ్య),మంచే అంబదాస్, వెంగలి పాండయ్య,రాపోలు కొండయ్య,వంగరి రమేష్,అక్కల ఉప్పలయ్య,అక్కల లక్ష్మయ్య, బేతు శ్రీహరి,నల్ల వెంకటేశ్వర్లు,మూడ నాగరాజు,విడెం శ్రీనివాస్,శ్రీమన్నారాయణ,వంగరి రాజు,కస్తూరి కృష్ణ,కోమటి శేఖర్,మద్దూరి తిరుమలేశ్, గర్దాసు చంద్ర నారాయణ, బేతు ప్రవీణ్,ఎనగంధుల రవి,వీరబత్తిని మురళీ,గుండేటి కృష్ణ,మద్దూరి శేఖర్,వంగరి కిషన్,పొట్టబత్తుల శంబయ్య,వంగరి సోమక్రిష్ణ,మద్దూరి శంకరయ్య, వెంగలి మధు, దుస్స రామ్మూర్తి,మద్దూరి కృష్ణ మూర్తి,వంగరి రమేష్,కోట రాములు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కు తరలిన పద్మశాలి

మిర్యాలగూడ. మార్చ్ 9 ప్రభాతవార్త

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఆదివారం జరిగిన అఖిలభారత 17వ పద్మశాలి మహాసభలకు మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి లుపెద్ద ఎత్తున తరలి వెళ్లారు. పద్మశాలి హక్కుల సాధన కొరకై, చేనేత సమస్యల పరిష్కారం కొరకై, రాజకీయ అవకాశాల కల్పన కొరకై ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యర్రమాద రాములు, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు జల్లా రాంబాబు,



స్టీరింగ్ కమిటీ కన్వీనర్ బావండ్ల పాండు, డా: మిర్యాల కృష్ణయ్య, డా: గుండు అంజయ్య, క్యామా వెంకటేశం, చిలుకూరి బాలకృష్ణ, రామ ప్రసాద్, చిలుకూరి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మిస్సయిన ఎమ్మెల్సీ వచ్చే

తిరుమలగిరి మార్చి 9 ప్రభాతవార్త.



తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన అద్దంకి దయాకర్ కు నేడు ఎమ్మెల్సీ రావడం నియోజకవర్గంలోని ప్రజలకు ఎంతో ఆనందంగా ఉంది ఎమ్మెల్యే అవకాశం రాకపోయినప్పటికీ నేడు ఎమ్మెల్సీ అవకాశా రావడంతో నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలుగా చేరి వర్గపూరు తారాస్థాయికి చేరడంతో నేడు ఈ ఎమ్మెల్సీ తో జనంలో చర్చగా మారింది కాంగ్రెస్ పార్టీకి ప్రాణం పోసినట్టుగా జనంలో చర్చగా మారింది ఎమ్మెల్యే ఎన్నికల అనంతరం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి అంతర్గతంగా మారిన ఈరోజుల్లో అద్దంకి ఎమ్మెల్సీ రావడంతో జనంలో కాంగ్రెస్ పార్టీకి ప్రాణం పోసినట్టుగా ఉందని పలువురు చెప్తున్నారు ఇదే విధంగా ఎమ్మెల్సీ తో పాటు మంత్రి వస్తే ఈ నియోజకవర్గ వర్గ పోరుకు తెరదించినట్లు ఉంటుందని జనాలలో చర్చగా మారింది ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో వర్గాలుగా మారి ఎవరికి వారే యమునా తీరే అన్న ఈ క్రమంలో ఎమ్మెల్సీ రావడం ఇది ఒక చర్చగా మారింది నేటితో కాంగ్రెస్ పార్టీలో తెలపడిందని ప్రజలలో చర్చించుకున్నారు.

# ఆత్మీయ సమ్మేళనం

మిర్యాలగూడ. మార్చి 9 ప్రభాతవార్త



నేతాజీ మెమోరియల్ స్కూల్ 199091 సంవత్సరపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నేతాజీ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది. స్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా అప్పటి ఉపాధ్యాయులు శ్రీపతి శ్రీనివాస్ వరలక్ష్మి మ్మ, రఘునాథం , చంద్రశేఖర్, రామచంద్ర రావు, శంకర్, జగదీశ్వర్ లను విద్యార్థిని విద్యార్థులు సన్మానం చేశారు. తమ చిన్న నాటి బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో విద్యాసాగర్, నామాల రవి, వినయ్ శ్రీనివాస్, కుమార్, పరశురాం, రవి, వినయ్, నాగేంద్రప్రసాద్, అదృష్టరావు, చంద్రశేఖర్, మంజుల, అరుణ, శ్రీదేవి, చంద్రకళ, సునీత, మల్లేశ్వరి, శ్రీదేవి, లక్ష్మి మ్మ, నాగలక్ష్మి మ్మ,నీరజ, గౌరీ శంకర్, నాగరాజు, నాగేందర్, పాల్గొన్నారు.

# మంచి ఆహారాన్ని అందించాలి

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 9

నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే జాతీయ రహదారి 65 పై వెళ్ళే ప్రయాణీకులకు చక్కని ఆహారాన్ని అందించి అందరి మన్నలను పొందుతూ వ్యాపారపరంగా ఎదగాలని నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం నార్కట్పల్లి శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ స్టార్హోటల్ను ఆయన ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమత్ లక్ష్మణ సహిత సీతారామచంద్ర స్వామి దేవాలయ నిర్మాణానికి



*హుజూర్ నగర్ టౌన్, మార్చి 9, ప్రభాత వార్త :*
హుజూర్ నగర్ పట్టణం లోని గోవిందపురం లో శ్రీ హనుమత్ లక్ష్మణ సహిత శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయ పున: నిర్మాణానికి ఆదివారం భూమి పూజ శంకుస్థాపన అర్చకులు శ్రీ నరగిరి నాధుని రాఘవాచార్యు లు రంగ భట్టచార్యుల ఆధ్వ ర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలిరాగా వేద పండి తుల మంత్రోచ్ఛారణ మధ్య శంకుస్థాపన కార్యక్రమం అత్యం త వైభవపేతంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట గణపతి పూజ పుణ్యా హ వచనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే దేవాలయం ముందు భాగంలో ప్రత్యేక హోమం నిర్వహించారు. వంద లాది మంది భక్తుల ఆధ్యాత్మిక వాతా వరణంలో సీత రామాలయం శంకుస్థాపన కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇట్టి మల్ల శ్రీనివాస్ జ్యోతి, ప్రధాన కార్యదర్శి బొ ల్లెద్దు ధనమ్మ జైలు, కోశాధికారి ఊదరి రంజిత్ అనూష , ఇట్టి మల్ల బెంజిమెన్ తిరుపమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాముల శివారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, కోలా నాగేశ్వరరావు గుర్రం చిన్న వెంకటరెడ్డి, తాటి వెంకటరెడ్డి,తాటి శేఖర్ రెడ్డి, కొట్టు బాబు, బాచి మంచి చంద్రశేఖర రావు దేవరం రవీంద ర్ రెడ్డి, గిని రెడ్డి వెంకట రెడ్డి, ఒరుగంటి నాగేశ్వర రావు, దాసా నాగేశ్వరరావు, స్వామి నరసింహారావు, అరవింద రెడ్డి, డాక్టర్ సుధ శ్రీపతి, దాసరి సుభాష్,రవికృష్ణ, చంద్రశేఖర్, వీసంభిక్షం, తండు సాయిరాం గౌడ్, పులిచింతల సత్యనారా యణ రెడ్డి పులిచింతల వెంకట రెడ్డి, దాసరి రాములు, కామల్ల క్రాంతి, ముడుసు పాపారావు, ఇట్టిమల్ల రవి, దాసరి రాంబాబు, కోలపూడి రాజేష్, ఇట్టి మల్ల రామకృష్ణ, జానకి రాములు, బుల్లెద్దు నారాయణ, పాశం నరసింహారావు, పాశం కోటమ్మ, రామ తారక, నాగశేషమ్మ, కంకణాల దుర్గ, పాశం శషి, ఊదరి మంగయ్య, రాయల వెంకటేశ్వర్లు, ఆసోదు శ్రీనివాసు పాలడుగు ధనుంజయ, బండి భాస్కర్, బొప్పని రాజు, జెట్టి ప్రసాదు, రెంటాల కోటి, గుండా కాంతయ్య, పల్లపు రామకృష్ణ మేస్త్రి, ముడుసు నరసింహా రావు, తెలగ మల్ల మధు, పాల్గొన్నారు.

# పిఠాపురంలో 14న జరిగే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి



*హుజూర్నగర్ టౌన్, మార్చి 9, ప్రభాతవార్త :*
మార్చి 14న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పిఠాపురం లో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాల ని జనసేన పార్టీ జిల్లా నాయకు లు గాజనబోయిన సైదులు, ఎస్.కె హసన్ మియా లు అన్నా రు. ఆదివారం పట్టణం లోని జన సేన పార్టీ కార్యాల యంలో ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్క రణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో జన సేన పార్టీ రోజు రోజుకు బలో పేతం అవు తుంద ని అన్నారు. ఏపీ డిప్యూ టీ సీఎం జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నేతృత్వం లో రెండు రాష్ట్రాల్లో జనసేన పార్టీ కార్య కర్తలు ప్రజా సంక్షేమం కోసం సైని కుల లాగా పనిచేసేం దుకు ఎప్పుడు ముందుంటారని అన్నారు. 14న జరిగే సభకు హుజూర్నగర్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తు న జనసేన సైనికులు కదలాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సత్యం ఉదయ్, నాగరాజు, అల్లావుద్దీన్, పవన్, చిలక రాజు గోపి, ములక లపల్లి హరి, రాజు, ప్రవీణ్, వేణు, పుష్ప తదితర ఇతర నాయకు లు పాల్గొన్నారు.

# క్రీడలు యువతలో క్రీడా స్ఫూర్తిని నింపుతాయి

*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త:*
క్రీడలు యువతలో క్రీడ స్ఫూర్తిని నింపుతాయని ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో నిర్వహించిన వెంకిర్యాల ప్రీమియర్ లీగ్ 6 ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టులకు బహుమతులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ క్రీడారంగాల్లో యువకులు చురుగ్గా పాల్గొనాలని కోరారు. క్రీడల్లో యువకుల లతోపాటు అన్ని వర్గాలకు చెందిన వారు క్రీడా పోటీల్లో పాల్గొనాలని, యువకులకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చెరుకు బాలరాజు గౌడ్, మల్లేష్, కుమార్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




# కోతుల బెడద నుండి కాపాడండి

*.మాడుగులపల్లి, మార్చి 09ప్రభాతవార్త*





మండలం లోని పోరెడ్డి గూడెం గ్రామంలో కోతుల బెడద కొంతకాలం నుండి విపరీతంగా పెరిగిందని, గ్రామంలోని ఇండ్లలో ఉండే పండ్ల మొక్కలుకాయల చెట్లు, ఇంట్లో, బయట ఎక్కడ ఏమి కనిపించిన ఎత్తుకు పోతున్నాయాయని, చివరకు వాటి బెడద తప్పించుకొలేక, కొండంగిని కొని గ్రామంలో తిప్పిన ప్రయాజనం లేదని, గ్రామస్తులు బజారుకు వెళ్లాలన్న, పిల్లలు బయటకు వెళ్లాలన్న కోతులకు భయపడాల్సిన పరిస్థితి ఉందని, గ్రామస్తులు రామ్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి లను గాయపరిచిన పరిస్థితి. ఊళ్ళో నుంచి కోతులను వెళ్లగొట్టెందుకు, అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షం లో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసేందుకు గ్రామంలో పెద్దమనుషులు సమావేశం ఏర్పాటు అయినట్టు, పోరెడ్డి కోటిరెడ్డి, పోరెడ్డి అప్పా రెడ్డి, పోరెడ్డి సురేందర్ రెడ్డి పోరెడ్డి రంగా రెడ్డి లు తెలిపారు.

# యువత స్వశక్తితో అభివృద్ధి చెందాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 9*
నేటి యువత కేవలం ఉద్యోగాలపైనే ఆధారపడకుండా స్వశక్తితో అభివృద్ధి చెందాలని జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవర్ సూచించారు.ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ది హల్క్ ఫిట్నెస్ సెంటర్ ను ఆయన ముఖ్యఅతిధిగా హాజరయి ప్రారంభించి మాట్లాడుతూ ఫిట్నెస్ సెంటర్ల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక అభివృద్ధి పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు.నేటి యువత ఉత్తమ అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్లకుండా ఉత్తమ నైపుణ ్యాలను ప్రదర్శించి పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు.ఈ సందర్భంగా ఫిట్నెస్ సెంటర్ ప్రొప్రైటర్ సుద్దాల నిఖిల్ (ఎస్పీ గారి పర్సనల్ కోచ్ )ను,దోటి వంశీ కుమార్‌ని ఆయన ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ఎస్సై క్రాంతి కుమార్,సిబ్బంది,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.






# గ్రంథాలయ పార్ట్ టైం స్వీపర్స్ రాష్ట్ర కమిటీ ఎన్నిక

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 9, ప్రభాతవార్త:*





రాష్ట్ర గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపర్స్ ఉద్యోగుల రాష్ట్ర కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గా ఎలగందుల శ్రీనివాస్, ఇతర పెద్దల సమక్షం లో ఈ కమిటీని ఎంపిక చేసుకు న్నారు. రాష్ట్ర అధ్యక్షులు గా పిట్టా హుస్సేన్ ( నేరేడుచర్ల బ్రాంచ్) రాష్ట్ర ప్రధాన కార్యద ర్శిగా కస్తాల మధు (హుజూర్ నగర్ బ్రాంచ్ ) ఉపాధ్యక్షులు గా చింతకింది ఎల్లం (ములుగు జిల్లా) హద్నూరు అంకుష్ కుమా ర్ ( సంగారెడ్డి జిల్లా) లను, అలా గే కోశాధికారి గా ఖమ్మంపాటి మధుసూదన్ ( పెన్ పహాడ్ బ్రాంచ్ ), సహాయ కార్యదర్శి గా సయ్యద్ సలీం ( ఆసిఫాబాద్ జిల్లా ), చెరుకుపల్లి స్వామి (మంచిర్యాల జిల్లా) లతో పాటు కార్యవర్గ సభ్యులతో ఈ సంద ర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది

# హోటల్ నిర్వాహకులకు అభినందనలు తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 9*



హైద్రాబాద్ – విజయవాడ జాతీయ రహదారి 65 పై నార్కెట్‌పల్లి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తమ సహచరులతో కలసి పాల్గొన్న నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, నార్కట్పల్లి మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి నిర్వాహకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు సాగు నీరందించాలి

**రైతుల ఎండిన పంట పొలాలకు ఎకరాకు రూ.30 వేలు ఇచ్చి ఆదుకోవాలి**

నూతనకల్.. మార్చి 09 ప్రభాత వార్త.

.ఎస్సా రెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి రైతులకు సాగునీరు అందించి రైతుల పంట పొలాలు ఎండి పోకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గాదుదుల రజిత లింగరాజు యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించిందని,కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు చుక్క నీటిని అందించలేదని పంట పొలాలు ఎండిపోతున్న రైతులను ఆదుకునే దిశగా ఎలాంటి ప్రయత్నాలు చేయకుండా నిమ్మకు నీరు ఎత్తిన చందంగా వ్యవహరిస్తుందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీసాగునీరు అందించడంతో పాటు రైతు భరోసా,రుణమాఫీ వంటి పథకాలను ఎప్పటికప్పుడు అందించిందని,ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందని పేర్కొన్నారు.ఇప్పుడు అధికారంలో ఉన్న నాయకులు మండలం నుండి నియోజకవర్గం వరకు ఏ ఒక్కరు కూడా రైతుల గోసను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



మోసపూరిత 420 వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క వాగ్దానాన్ని సంపూర్ణంగా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగు మీరు అందించకపోవడంతో వేల ఎకరాలు పంట పొలాలు ఎండిపోయాయని సాగునీరు అందక ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, మాజీ వార్డు సభ్యులు శీలం నారాయణ, కొమ్మనబోయిన అనిల్, గౌడిచర్ల లింగయ్య, దంతాల రామస్వామి,సీనియర్ నాయకులు కృష్ణమాచారి, లింగన్న,మోజేష్,సైదులు, నాగరాజు,రాజయ్య,సతీష్, ఉమేష్,నరేష్,హరీష్, వెంకన్న,బిక్షం,అశోక్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# మిత్రుల కుటుంబాలకు30వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

...తుంగతుర్తి మార్చి 9 ప్రభాతవా



త్తమతోపాటు చదువుతూ అనారోగ్యానికి గురై మరణించిన తోటి మిత్రుల కుటుంబాలకు శ్రీ విద్యా భారతి పాఠశాల 10వ తరగతి పూర్వ విద్యార్థులు 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల 2002 2003 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వవిద్యార్థులు తమతో చదువుతూ అనారోగ్యానికే గురై మరణించిన తూర్పు గూడ గ్రామానికి చెందిన మదనాచారి. ఎల్లేష్. బండ రామారం గ్రామానికి చెందిన సంధ్య తో పాటు తమకు విద్యార్థులు నేర్పిన గురువు చిత్తలూరి మల్లికార్జున్ కుటుంబ సభ్యులకు 30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ కృష్ణయ్య. డైరెక్టర్లు ఎండి నజీర్. కోట వెంకట గోపాల్ తో పాటు పూర్వ విద్యార్థులు బోనగిరి సోమయ్య.కటకం సురేష్. పొడిల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

.. తుంగతుర్తి మార్చి 9 ప్రభాతవార్త

ఏరా ఎలాగున్నావ్ ఎన్నాళ్ళు అయిందో మిమ్మల్ని చూసి ఏం చేస్తున్నావ్ ఇంట్లో అందరూ బాగున్నారా అంటూ ఒకప్పుడు బాల్య స్నేహితులు 25 సంవత్సరాల అనంతరం కలుసుకున్నారు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటారుతీపి గుర్తులు.. మధుర జ్ఞాపకాలు... తమ చిన్ననాటి స్మృతులను తలుచుకుంటూ ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో.ఆదివారం విశ్రాంతి ఉద్యోగుల సంఘ భవనంలో శ్రీ విద్యా భారతి పాఠశాలలో చదివిన 19981999 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఒక్కసారిగా స్నేహితులు కలుసుకోవడంతో కరచాలనలో కౌగిలింతలతో నెమరు వేసుకుంటూ మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు ఎన్నో భావోద్వేగాల మధ్య తమకు దొరికిన ఆకుది మధుర క్షణాలను ఆనందంగా గడిపారు ఏదో తెలియని ఆనందం వింత అనుభూతుల మధ్య వారంతా కలిసి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు జీవిత పోరాటంలో పాఠశాల విడిచిన అనంతరం తాము ఈ ఉన్నత స్థితికి కారణం ఉపాధ్యాయులు బోధించిన బోధనలతో పాటు వారి సూచనలు పాటించడం వల్ల తాము ఈ స్థితికి చేరుకున్నామని తెలిపారు. 25 సంవత్సరాలు తర్వాత మిత్ర బృందం ఒక దగ్గరకు చేరుకొని తమ వయసు హోదాలను మరిచి ఆనాడు చేసిన చిలిపి పనులను నెమరేసుకుంటూ గురువుల దండనలను వారి ఆప్యాయతను గుర్తుచేసుకొని ఉత్సాహంగా గడిపారు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము ఉన్నత స్థితికి ఎదుగుడానికి ఉపాధ్యాయులు అందించిన చదువు క్రమశిక్షణ అని తెలిపారు



ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రేమ ఆప్యాయత క్రమశిక్షణ చదువు పట్ల శ్రద్ధ పట్టుదల ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్. సిహెచ్ కృష్ణయ్య . ప్రధానోపాధ్యాయులు ఎండి నసీరుద్దీన్. ఎండి నసీరుద్దీన్. తాళ్ల పెల్లి సోమన్న. . కోట వెంకట గోపాల్ బ్రహ్మాచారి. గుండె గాని రాములు గౌడ్. తుమ్మ బాబు. పాలకుర్తి ఎల్లయ్య. చిత్తలూరి రవీందర్. సుదగాని మల్లేష్ పూర్వ విద్యార్థులు బోనగిరిసోమయ్య.పొదిల సాయిబాబా. ఆలకుంట్ల గోపి. బండారు వినయ్. గుండాల సైదులు. బొంకూరు శ్రీనివాస్. పరశురాములు. జి శ్రీనివాస్. ప్రవీణు. సుమన్. సంధ్య రేఖ. సంధ్యారాణి. సకినాల భవాని. తల్లాడ రాజు. రజిత. జగదీష్. సందు రామ్మూర్తి. సుంకరి లింగయ్య. ఎనగందుల మధు. వరికుప్పల రాజేష్. దోసపాటి సుమన్. తదితరులు పాల్గొన్నారు

# మంత్రి ,ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

మోతె.. మార్చి 9 ప్రభాత వార్త



మండలంలోని ఏటి పరివాహక ప్రాంతాలలో సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్న పరిస్థితుల దృష్ట్యా రైతులు, నాయకులు స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి పాలేరు జలాశయం బ్యాక్ వాటర్ ను మళ్లించారు. దీంతో ఆదివారం మంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయా గ్రామాల రైతులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పి.పుల్లారావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు తుమ్మేటి అశోక్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మార్కెట్ కమిటీ చైర్మన్ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి మార్చి 9 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలం చెందిన కాంగ్రెస్ నాయకులు సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పప్పుల వీరారెడ్డిని హర్షి ఘనంగా సన్మానించారు సన్మానించిన వారిలో సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి మరియు వారికి కమిటీ వైస్ చైర్మన్ చింత రెడ్డి రాజగోపాల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాపట సోమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# వేణారెడ్డిని సన్మానించిన జటంగి గణేష్ యాదవ్

నూతనకల్.. మార్చి 09 ప్రభాత వార్త



సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన కొప్పుల వేణా రెడ్డిల ను ఆదివారం యూత్ కాంగ్రెస్ నాయకులు జటంగి గణేష్ యాదవ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## పార్టీకి,పార్టీ శ్రేణులకు రుణపడి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



ఎమ్మెల్యే కోటాలో తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ , పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపీలు రఘువీర్ రెడ్డి, శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేల అందరికీ డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారుకాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారుమా నాన్న కూడా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ రెండుసార్లు సర్పంచ్ గా పని చేశాడని వివరించారుతాను గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, ఎంపీపీగా, జెడ్పిటిసిగా, గత ఏడు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారుఎమ్మెల్సీగా తనకు అవకాశం కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, పార్టీ శ్రేణులందరికీ రుణపడి ఉంటానని అన్నారుఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి శంకర్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## గర్షకోటి సావిత్రముకు నివాళులర్పించిన దైద రవీందర్

నకిరేకల్ ప్రభాతవార్త. మార్చి 9

ఆదివారం నాడు నకరికల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రాముఖ్య వ్యాపారవేత్త బ్రహ్మదేవర రామ్ మూర్తి మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మరియు నకిరేకల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఘర్ష కోటి సైదులు మాతృమూర్తి దర్శకోటి సావిత్రమ్మకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పాల్గొన్నారు

## సర్వీస్ రోడ్డు తొందరగా పూర్తి చేయాలి



### తుమ్మల వీరారెడ్డి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 9

సిపిఐఎం పార్టీ చేపట్టిన స్థానిక సమస్యలపై ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ సర్వీస్ రోడ్డు పనులు నత్త నడకన కొనసాగుతున్నవని, ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.కాంట్రాక్టు రోడ్డు 15 ఫీట్లు వెడల్పు వేయవలసి ఉన్నపన దాటికీ దాన్ని 12 ఫీట్లకే కుదించారని, డ్రైనేజీని మిషన్ భగీరథ వాటర్ లైన్ పైన కట్టారని, ఆ కారణంగా పైప్ లైన్ పగిలి గ్రామస్తులకు మంచినీటి సరఫరా కాక ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా రోడ్డు తోవ్వడం వల్ల ఇప్పటికి ముగ్గురు కాలు జారి పడి గాయపడ్డారని అన్నారు. రోడ్డు పనులు మొదలుపెట్టి దాదాపు నాలుగు నెలలు కావస్తున్నా పూర్తి కాకపోవడంపై కాంట్రాక్టు అధికారుల స్పదించి రోడ్డు మరమ్మత్తులు తొందరగా చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి 281 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, దండు రవి,బోల్లెదు సైదులు,శాఖ కార్యదర్శులు దండు నాగరాజు, దండు శ్రీను,

## గోపాల్ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 9



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన దాసరి గోపాల్ అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్.ఆయన వెంట స్థానిక నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ ఎన్నిక

### ఆలయ కమిటీ చైర్మన్ గా మారగోని రాజబాపు గౌడ్

కాటారం, మార్చి 9, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ ని ఆదివారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా మారగోని రాజబాపు గౌడ్, వైస్ చైర్మన్ గా మార్క రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కారెంగల వెంకటరాజ్యం గౌడ్, కోశాధికారిగా బుర్రి సుధాకర్ గౌడ్, సలహాదారునిగా మారగోని గణపతి గౌడ్, సభ్యులుగా మాదాసు అంజయ్య గౌడ్, చీటూరి మహేష్ గౌడ్, బొడిగె వెంకన్న గౌడ్, మారగొని సంతోష్ గౌడ్ తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ఆలయ కమిటీ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క గౌడ కులస్థులకు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## న్యాయ సదస్సుకు హాజరైన గిన్నారపు మురళితారక రామారావు

గార్ల, మార్చి9 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో హన్మకొండలోని



కాళోజి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన న్యాయసదస్సు కార్యక్రమానికి గార్ల మండలానికి చెందిన తెలంగాణ జనసమితి రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు హాజరైనట్లు ఆయన ఒక ప్రకటనలో పెర్కోన్నారు. న్యాయసదస్సులో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ సుజోయ్‌పాల్, జస్టీస్ కె.లక్ష్మణ్ ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించినట్లు ఆయన పెర్కోన్నారు.




## తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

కాటారం, మార్చి 9, ప్రభాతవార్త



తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడవ మహాసభ కరపత్రంలను ఆదివారం కాటారం మండలకేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతి, కుడుమేత సరస్వతి మాట్లాడుతూ..ఎన్నో పోరాటాల ఫలితంగా కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ప్రజల ఆశలు అడి ఆశలైన వేమలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ సమాజం ఏడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేసిందని, ఇప్పటికి చేస్తూనే ఉంది ఆవిర్భావ నుండి తెలంగాణ ప్రజా ఫ్రంట్ దోపిడి పీడన లేని ప్రజాస్వామిక తెలంగాణపై మహనీయుల ఆశయ సాధనకై ప్రజల పక్షాన పోరాడుతుంది ఎన్నో పోరాటాల తో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు ఆకాంక్షలు లేవి నెరవేరలేదు రాష్ట్రంలో ఎన్నో జెండాలు మారిన ఎవరు అధికారంలోకి వచ్చిన తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని బడ బూర్జువా దదారులకు తాకట్టు పెట్టి తమ గడుపుతున్నారన్నారు. ఈ దశలో అడుగులు వేద్దాం.. అందరం సమాన అవకాశాలతో జీవించే సమాజం కోసం పోరాడుదాం... నూతన సమాజాన్ని నిర్మించుకుందాం అన్నారు.ఈ సందర్భంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడో మహాసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కార్మికులు, కర్షకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరుతున్నట్లు విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ మహిళ ప్రజా సంఘాల నాయకురాలు బూడిద లావణ్య. లెంకలపల్లి లక్ష్మి ్మ. గన్నారపు మల్లిక. బల్ల సునీత. చింతల రజిత. ఎద్దు పుష్ప. జంబూజి పద్మ పాల్గొన్నారు.

## సమాజ సేవలో దూసుకెళ్తున్న వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్

భూపాలపల్లి, మార్చి 9, ప్రభాతవార్త

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సేవా సంస్థలో ఆర్యవైశ్యులు మాత్రమే సభ్యులుగా ఉంటూ, వివిధ రకాల కులాల వారికి, మతాల వారికి సేవలందిస్తూ సమాజ సేవలో దూసుకెళ్తుందని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వాసవి క్లబ్ భూపాలపల్లి, కామాక్షి వనిత క్లబ్ ల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన కామాక్షి వనిత క్లబ్ బ్యానర్ ను జిల్లా అధికారుల తో కలిసి ప్రారంభించారు. రెండు క్లబ్బుల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, క్లబ్ సభ్యులతో జిల్లా గవర్నర్ ఇళ్ళందుల కిషోర్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. వాసవి క్లబ్ భూపాలపల్లి అధ్యక్షులుగా పాలవరపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా యాంశాని శ్రీనివాస్, కోశాధికారిగా నరేంద్రుల దామోదర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా గవర్నర్ ఇళ్ళంధుల కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన క్లబ్బుల కార్యవర్గం విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతూ, సమాజ సేవలో ముందుంటూ, జిల్లాలో ముందంజలో ఉండాలని సూచించారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సూచించిన అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తూ, పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరాడు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు సిరుప అనిల్, అయిత రమేష్, భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు నరేంద్రుల ధనలక్ష్మి ్మ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పవిత్రం శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్, జిల్లా గవర్నర్ ఇళ్ళంధుల కిషోర్ కుమార్, జిల్లా సెక్రటరీ లు జైన అర్చన, కుంకుమట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి బొనగిరి వేణు గోపాల్, వైస్ గవర్నర్ లు పుల్లూరి బాల్ మోహన్, ఏళ్లంకి ప్రతీప్, జిల్లా జాయింట్ సెక్రటరీ తిరుపతి, జిల్లా చైర్మన్ శ్రీ రాం రమేష్, గంప సురేందర్, నూక కృష్ణ, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు పురుషోత్తం, నూతనంగా ఎన్నికైన క్లబ్బుల అధికారులు, క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

